

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్ కరెంట్ అఫైర్స్ నమూనా ప్రశ్నాపత్రాలు విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 125
మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.ద్వాదశి ఉ.10.32, ఉత్తరాషాఢ సా.4.47, వర్జ్యం రా.8.45 నుంచి 10.20 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.49 వరకు

## మాటల్లో కాదు చేతల్లో
# చూపిస్తాం

● ప్రపంచానికి భారత్ గురించి తెలుసు ● ఆర్థికరంగంలో వేగవంతమైన అభివృద్ధి ● ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బంది పడకూడదనే సదస్సుకు ఆలస్యం ● 10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయమిది ● అర్థం చేసుకోవాలంటూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ


6లో

భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృ్ఎద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.

## ఏపీకి పూర్వ వైభవం
# తీసుకువస్తాం

● గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన వలన రూ. 1.35 లక్షల కోట్ల అప్పులు మిగిలాయి ● ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిర్ణయాత్మక చర్యలు ● గత ప్రభుత్వపు రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం ● పోలవరం, అమరావతి ప్రాజెక్టులను పట్టాలెక్కించాం ● 11 మంది ఎమ్మెల్యేలు, 11 నిమిషాలు ఉన్నారు ● ఇలా వచ్చారు, అలా వెళ్లారు ● రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుతోంది ● విపక్ష హోదా ఇవ్వాలంటు వైసీపీ బాయ్‌కట్



ఆంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. 2025-26 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ శాసనసభ ఉమ్మడి సమావేశంలో ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోడీల నాయకత్వం పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుచూ ఏపీ ప్రజలు శాసనసభ ఎన్నికలలో కూటమికి పూర్తి మద్దతు పలికారని, ఈ ప్రభుత్వానికి లభించిన అఖండ, చారిత్రాత్మక మెజారిటీ ప్రజా సంకల్పానికి నిదర్శనం మాత్రమే కాదని, గత ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా బలమైన ప్రకటన కూడా అని ఆయన వివరించారు.


వివరాలు లోపలి పేజీల్లో

### జగన్‌పై అనర్హత వేటు?



అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు బడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్ ఇచ్చారు.

## సీఎం రేవంత్‌కు కిషన్ లేఖ


3లో

● ఫీజు రీయంబర్స్ మెంట్, ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి ● ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదంటూ విమర్శ

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.

## మార్చి 19 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు
2లో

## టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు

● ఆక్వా ఐ పరికరాలతో సెర్చింగ్ ● అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సహాయక చర్యలు


7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రతిపక్ష హోదా కావాలంటే
# జర్మనీ వెళ్లాలి

● నిబంధనల ప్రకారమే వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కలేదు ● అన్నీ తెలిసే వైసీపీ నాయకులు సభా సమయం, ప్రజాధనం వృథా చేస్తున్నారు ● వైసీపీ నాయకుడు సభకు వస్తే సమయం ఎంత ఇస్తారనేది తెలుస్తుంది ● ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

వైసీపీకి ప్రతిపక్ష హోదా అనేది ఈ అయిదేళ్లలో రాదు. ఫిక్స్ అయిపోండి. అది ముఖ్యమంత్రి చంద్రబాబు గారో, నేనో కావాలని చేసింది కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం, మన రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదు.


2లో

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎన్నికల నగారా



3లో

● ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ● ఏపీలో 5, తెలంగాణలో 5 స్థానాలకు ఎన్నికలు ● మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ ● మార్చి 10న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం ● 11న నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ ● మార్చి 20న పోలింగ్..


## గత ప్రభుత్వం నిరుద్యోగులను
# పట్టించుకోలేదు

● అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు ● ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదు ● పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారు ● తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చింది ● అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం ● నిజామాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి

నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు.



## అంతా ఇంతే!




అందుకు తగ్గట్టే 11 నిమిషాలుండి వెళ్లారు

## ప్రజలకంటే ఎన్నికల ప్రచారమే
# ముఖ్యమా?


7లో

● టన్నెల్లో 8 మంది చిక్కుకొని ఉంటే.. సీఎం ఎన్నికల ప్రచారం చేస్తున్నారు ● ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని ప్రభుత్వం రాజకీయం చేస్తుంది ● ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే క్రిటికల్, సెన్సిటివ్ ప్రాజెక్ట్ ● వారిని ప్రాణాలతో బయటకు రావాలని కోరుకుంటున్నాం ● మాజీ మంత్రి హరీశ్ రావు

## రేవంత్ మరో నీరో

● గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎం ● రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. రేవంత్ ప్రచారం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్లుు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.


7లో

## ఎన్నాళ్లు భ్రమల్లో బతుకుతావ్


2లో

● అసెంబ్లీకి రా ● జగన్‌కు మంత్రి సవిత హితబోధ

ప్రతిపక్ష హోదా ఎవరిస్తారో నీకు తెలీదా..? 30 ఏళ్లు ఉంటున్నాంటూ ఇంకా ఎన్నాళ్లు భ్రమల్లోనే బతుకుతావ్... నిన్ను గెలిపించిన పులివెందుల కోసం ప్రజల కోసమైనా అసెంబ్లీకి రావాలని హితబోధ చేశారు.

## కలెక్టరేట్లలో వాట్సాప్
# గవర్నెన్స్ సెల్

● ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించాలి ● రాబోయే రోజుల్లో వాట్సాప్ ద్వారా 500 సేవలందిస్తాం ● ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో, రైతు బజార్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలి ● బెల్టు షాపులను ఏమాత్రం ఉపేక్షించొద్దు ● నిత్యావసరాల ధరలను సమీక్షించండి ● అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ప్రత్యేకంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సెల్ ఏర్పాటు చేసి, వాట్సాప్ గవర్నెన్స్ను ప్రజలు విస్తృతంగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.


2లో

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు



● బ్లాక్ మండే ● మార్కెట్లపై ట్రంప్ టారిఫ్ భయాలు ● 856 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ ● 242 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

వివరాలు-5లో



## ఎన్నాళ్లు భ్రమల్లో బతుకుతావ్... అసెంబ్లీకి రా...

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిపక్ష హోదా ఎవరిస్తారో నీకు తెలీదా..? అధికారంలో 30 ఏళ్లు ఉంటున్నాంటూ ఇంకా ఎన్నాళ్లు భ్రమల్లోనే బతుకుతావ్... నిన్ను గెలిపించిన పులివెందుల కోసం ప్రజల కోసమైనా అసెంబ్లీకి రావాలని ఎమ్మెల్యే వైఎస్ జగన్ కు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖమంత్రి ఎస్.సవిత హితబోధ చేశారు. అసెంబ్లీకి వస్తే సబ్జెక్టుపైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అమరావతిలోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడితో కలిసి మంత్రి సవిత సోమవారం మాట్లాడారు. ప్రజలను భ్రమలో పెట్టాలని జగన్ భావిస్తున్నారని, ఆయనను నమ్మే స్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలవుతోందని, ఇంకా రాజారెడ్డి రాజ్యాంగమే కొనసాగుతోందని జగన్ అనుకుంటున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ మాటలను నమ్మేస్థితిలో జనాలు లేరని, రాష్ట్రాభివృద్ధి ఎవరితో సాధ్యమని గ్రహించే ఆయనకు 11 సీట్లు మాత్రమే కట్టబెట్టారని అన్నారు. పరామర్శకు వెళ్లినప్పుడు ఆసుపత్రిలో ఎలా మెలగాలో కూడా తెలియడం లేదని, ఎన్నికల కోడ్ ఉంటుండగా గుంటూరు మిర్చి యార్డుకు ఎలా వెళతారని ప్రశ్నించారు. జగన్ కు ఎక్కడ ఎలా మెలగాలో కూడా తెలియకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడానికి అసెంబ్లీకి రావాలని, కనీసం నిన్ను గెలిపించిన పులివెందుల ప్రజల కోసమైనా సభకు రావాలని జగన్ నుద్దేశించి మంత్రి సవిత కోరారు. ప్రజల కోసం పోరాటం చేయండి...ప్రజా సమస్యలపై మాట్లాడండి తప్పనిసరిగా మైక్ ఇస్తామని మంత్రి వ్యాఖ్యానించారు. జగన్ కు ఎందరో సలహాదారులు ఉంటారని, వారందరి సలహాలు సూచనలు తీసుకుని అసెంబ్లీకి రావాలని, ఏ సబ్జెక్టుపైనైనా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కొడుకుగా, మాజీ సీఎంగా, మాజీ ఎంపీగా, పులివెందుల ఎమ్మెల్యేగా ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందో జగన్ కు తెలియదా...? అని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

# కలెక్టరేట్లలో వాట్సాప్ గవర్నెన్స్ సెల్

**● ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించాలి ● రాబోయే రోజుల్లో వాట్సాప్ ద్వారా 500 సేవలందిస్తాం ● ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో, రైతు బజార్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలి ● బెల్టు షాపులను ఏమాత్రం ఉపేక్షించొద్దు ● నిత్యావసరాల ధరలను సమీక్షించండి ● అధికారులతో సీఎం చంద్రబాబు**

అమరావతి, ఫిబ్రవరి 24: జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ప్రత్యేకంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సెల్ ఏర్పాటు చేసి, వాట్సాప్ గవర్నెన్స్ను ప్రజలు విస్తృతంగా ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 500 సేవలు కల్పించనుందని తెలిపారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ అమలు ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారు ఈ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునేలా చేయడంపై అధికారులందరూ ప్రత్యేక దృష్టి కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ విషయంలో కీలకంగా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వాట్సాప్ గవర్నెన్స్ కోసం ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, ఆయా జిల్లాల్లో వాట్సాప్ గవర్నెన్స్ అమలును పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చాలా సులభతరంగా అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఇందులో వాట్సాప్ గవర్నెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల్లో ప్రభుత్వ సేవలు వాట్సాప్ ద్వారా సులభంగా పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించేలా క్యూఆర్ కోడ్ ప్రదర్శించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల నుంచి వినతులు, వాటి పరిష్కారాలు కూడా మెరుగవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలు చెల్లించాల్సిన బిల్లులు కూడా వాట్సాప్ ద్వారా విరివిగా జరిగేలా చూడాలని ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. చాలా మంది ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ ఎలా ఉపయోగించాలో సరైన అవగాహన లేదని, వారిలో అవగాహన పెంచేలా ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డ్ సచివాలయాల్లో కూడా ఆ ప్రాంత ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ పట్ల అవగాహన కల్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఇంట్లోనూ ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు నిపుణులు ఉండేలా తీర్చిద్దాలని సూచించారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో టెక్నాలజీని విరివిగా వాడుకుని సత్ఫలితాలు సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పోలీసు గస్తీకి సమాంతరంగా డ్రోన్లను విరివిగా ఉపయోగించుకుని డ్రోన్ పెట్రోలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దానివల్ల పోలీసులకు గస్తీ ప్రక్రియ మరింత సులభతరమవ్వడమే కాకుండా సత్ఫలితాలు కూడా వస్తాయన్నారు. ఆర్టీజీఎస్లో డేటా లేక్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా జరుగుతున్న డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులన్నిటికీ జీపీఎస్ వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. తద్వారా ప్రయాణీకులకు తాము ప్రయాణించాల్సిన బస్సు ఏ ప్రాంతంలో ఉంది, ఎక్కడ ఉంది, ఎంత సమయానికి వస్తుందనేది సులభంగా తెలిసిపోతుందని చెప్పారు. గూగుల్ సహకారం తీసుకుని ఈ వ్యవస్థను త్వరతిగతగిన ఏర్పాటు చేసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీకి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ పెట్టి పర్యవేక్షించే అవకాశాన్ని



పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో బెల్టు షాపులపట్ల అధికారులు కఠినంగా ఉండాలని, వాటిని ఏమాత్రం ఉపేక్షించకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బెల్టుషాపులు నడుస్తున్నాయని ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వీటిపైన అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆయా బెల్టుషాపులకు ఎవరు, ఏ మద్యం షాపు నుంచి మద్యం సరఫరా చేశారనేదానిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బెల్టుషాపులను అరికట్టాలన్నారు. ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా మెరుగుపడుతోందని, అయితే అక్కడక్కడా ఇంకా కొన్ని సమస్యలు కనిపిస్తున్నాయని వాటిపైన కూడా దృష్టి పెట్టాలని కోరారు.

# వైసీపీకి ప్రతిపక్ష హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలి

**● నిబంధనల ప్రకారమే వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కలేదు ● ఫిక్స్ అయిపోండి... ఈ అయిదేళ్లూ వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు ● అన్నీ తెలిసే వైసీపీ నాయకులు సభా సమయం, ప్రజాధనం వృథా చేస్తున్నారు ● వైసీపీ నాయకుడు సభకు వస్తే సమయం ఎంత ఇస్తారనేది తెలుస్తుంది ● గవర్నర్ గారి ప్రసంగ సమయంలో వైసీపీ తీరు విచారకరం ● గవర్నర్ గారి ప్రసంగం అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీకి ప్రతిపక్ష హోదా అనేది ఈ అయిదేళ్లలో రాదు. ఫిక్స్ అయిపోండి. అది ముఖ్యమంత్రి చంద్రబాబు గారో, నేనో కావాలని చేసింది కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం, మన రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదు. దీన్ని ఆ పార్టీ నాయకుడు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. దేశ ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ప్రతిపక్ష హోదా దక్కడానికి కావల్సినన్ని సీట్లను వైసీపీ గెలవలేకపోయింది. ఆ విషయం తెలిసినా కావాలనే వైసీపీ నాయకులు విలువైన శాసనసభా సమయం వృథా చేస్తున్నారు. సీట్ల శాతం ప్రకారమే భారతదేశంలో నిబంధనలుంటాయి.. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హోదా కావాలంటే వైసీపీ పార్టీ నాయకులు జర్మనీ వెళ్లిపోతే బాగుంటుందని సూచించారు. ఇటీవలే జర్మనీలో ఎన్నికలు నిర్వహించారు.. అక్కడ ఓట్ల శాతాన్ని పరిగణనలోకి తీసుకొంటారని, ఇక్కడ సీట్లు ప్రాతిపదికగా ఉంటుందని వైసీపీవాళ్లు గ్రహించాలన్నారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయిన నేపథ్యంలో గవర్నర్ ప్రసంగం అనంతరం పవన్ కళ్యాణ్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో రెండో అతి పెద్ద పార్టీగా జనసేన ఉంది. జనసేన కంటే ఒక సీటు అధికంగా తెచ్చుకొని ఉంటే వైసీపీకి ప్రతిపక్ష హోదా అడగకుండానే వచ్చేది. కానీ వారికి ప్రజలు కేవలం 11 సీట్లను మాత్రమే ఇచ్చారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు. దీన్ని వైసీపీ నాయకులు అర్థం చేసుకోవాలి. అంతేకాని రాని ప్రతిపక్ష హోదా కోసం విలువైన సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా చేయడం తగదు.

**గవర్నర్ గారి ప్రసంగం సమయంలో వైసీపీ తీరు బాధాకరం**

అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా డిమాండు పేరుతో వైసీపీ నేలబారు వ్యూహాలు అమలు చేస్తోంది. దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారికి గత కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేకపోయినా బడ్జెట్ సమావేశాల మొదటి రోజు ఆయన ప్రసంగించేందుకు వచ్చారు. గవర్నర్ గారి ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో వినకుండా వైసీపీ నానా యాగీ చేసింది. ప్రసంగ ప్రతులు చింపేయడం, ప్రసంగం మధ్యలో వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదు. వారు అనుసరిస్తున్న వైఖరి నిజంగా బాధాకరం. గవర్నర్ గారి ప్రసంగంలో ఏముందో తెలుసుకోకుండానే వైసీపీ నాయకులు ఇష్టానుసారం అరుపులు, కేకలు వేయడం వారి తీరును బయటపెడుతోంది.

**ముందు అసెంబ్లీకి వస్తే కదా సమయం ఎంత ఇస్తారో తెలుస్తుంది**

వైసీపీ నాయకుడు, వారి ప్రజాప్రతినిధులు మొదట అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలి. ప్రజల సమస్యలపై స్పందించాలి. హుందాగా చర్చల్లో పాల్గొనాలి. మొదట వైసీపీ నాయకుడు సభకు వస్తే అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎంత సమయం ఇస్తారో తెలుస్తుంది. అసలు సభకే రాకుండా, రాని ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్లు చేయడం అనేది పూర్తిగా అనైతికం. మొదటి సమావేశాల్లోనే వైసీపీ నాయకులకు గవర్నర్ గారు, ముఖ్యమంత్రి గారు, నేను తగిన గౌరవం ఇచ్చాం. 11 సీట్లే వచ్చాయని వారిని ఎవరూ తక్కువ చేసి చూడలేదు. తగిన మర్యాద ఇస్తున్నాం. అయితే అసెంబ్లీకి రాకుండా మాకు సమయం ఇవ్వరు... మేం మాట్లాడలేం అని మాటలు చెప్పకుండా అసెంబ్లీకి వచ్చి చూస్తే సమయం ఎంత ఇచ్చారు..? మీరు ఎం మాట్లాడారో కూడా ప్రజలకు తెలుస్తుంది.




**ప్రోటోకాల్ ను ఎవరైనా పాటించాల్సిందే**

ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనలను ఎవరైనా పాటించాల్సిందే. ప్రోటోకాల్ మేరకు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం సమయంలో మంత్రుల వరుసలోనే కూర్చొన్నాను. అలాగే ఈ రోజు అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సమయంలో కూడా గవర్నర్ గారిని ఆహ్వానించేందుకు రావాలని తెలిపినా– ప్రోటోకాల్ ప్రకారం స్పీకర్, ముఖ్యమంత్రి, శాసనమండలి ఛైర్మన్ వెళ్తారు అని నేను వెళ్లలేదు. ఎవరైనా ఆ ప్రోటోకాల్ ను పాటించాల్సిందే. దీన్ని వైసీపీ నాయకులు గమనించాలి. మీకు ప్రజలు ఇచ్చిన సీట్ల సంఖ్య ప్రకారం మాత్రమే హోదా దక్కుతుంది. దాని ప్రకారం అసెంబ్లీలో మాట్లాడేందుకు, ప్రజా సమస్యలు చర్చించేందుకు తగిన సమయం ఇస్తారనేది గుర్తుంచుకోవాలి అన్నారు.

**అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జాతీయ మీడియా ప్రతినిధులు**

పవన్ కళ్యాణ్ని సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అంశంపై ప్రశ్నించారు. మార్చి 14వ తేదీ ఆవిర్భావ సభ వేదికగా ఈ అంశంపై వివరంగా మాట్లాడుతాను. వక్ఫ్ బోర్డు ఉంది.. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కూడా ఏర్పాటు కావాలి అన్నారు. ముఖ్యమంత్రితోనూ, మంత్రివర్గంతోనూ చర్చించి మిర్చి రైతులను ఆదుకునే ఏర్పాటు చేస్తామన్నారు.

# శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకను గెలిపించుకుందాం

## మేడా శ్రీనివాస్, జెడిఎఫ్ ప్రధాన కార్యదర్శి




ఏపీ స్టేట్ బ్యూరో : ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిష్కలంక ప్రజా సేవకులు కె.ఎస్. లక్ష్మణరావుని గెలిపించడం ద్వారా ప్రజావాణిని శాసనమండలిలో ప్రజల గొంతుకగా వినిపించే అవకాశాన్ని పొందాలని జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన ఈనెల 24వ తేదీ గుంటూరులోని గీతా కేఫ్ హోటల్ లో జరిగిన ఆత్మీయ సమావేశానికి పలు పౌర సంస్థలు నేతలు హాజరైనారు. మేడా శ్రీనివాస్ ప్రసంగిస్తూ కె.ఎస్.లక్ష్మణరావు గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై నిరంతరం కృషి చేస్తున్నారని, గత 14 సంవత్సరాలుగా శాసనమండలి సభ్యునిగా ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ నిజాయితీగా, నిబద్ధతో, అవినీతి రహితంగా కృషి చేస్తున్న మహానేత కె.ఎస్. లక్ష్మణరావు ని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ కె.ఎస్. లక్ష్మణరావు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ కార్యదర్శిగా, ప్రజా చైతన్య వేదిక, జనవిజ్ఞాన వేదికల వ్యవస్థాపకులలో ఒకరిగా, ఆదర్శ అధ్యాపకునిగా, పోటీ పరీక్షల బోధకునిగా, రచయితగా, వక్తగా ప్రజల ఆదరణ పొందిన ఉద్యమ నేత కె.ఎస్.లక్ష్మణరావు గెలువు కోసం కుల, మత, వర్గ రాజకీయాలకతీతంగా కృషి చేయాలని అంగ, అర్థ బలాలను అధిగమించి తోడ్పాటును అందించాలని పట్టభద్రుల ఓటర్లందరికీ విజ్ఞప్తి చేశారు. గత 14 సంవత్సరాలుగా శాసనమండలి సభ్యునిగా ఉంటూ ప్రభుత్వం హైదరాబాద్ లో కేటాయించిన ఇంటి స్థలాన్ని తిరస్కరిస్తూ మరోవైపు తనకు లభిస్తున్న వేతనంలో సగభాగాన్ని తాను నమ్మిన ఆశయాల అమలు కోసం ఖర్చు చేస్తూ ఉండటం అభినందనీయమన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ శాసనమండలిలో ప్రజల సమస్యలను వినిపించడానికి కె.ఎస్.లక్ష్మణరావు గెలువు అవసరమన్నారు. వామపక్ష భావాలతో ప్రజా శ్రేయస్సుకై నిరంతరం ఉద్యమిస్తున్న కె.ఎస్.లక్ష్మణరావును రాజకీయాలకు అతీతంగా గెలిపించుకోవాలన్నారు. అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి ప్రసంగిస్తూ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక విషయాలపై తన ప్రసంగాల ద్వారా నిరంతరం ప్రజలలో చైతన్య దీప్తిని వెలిగిస్తున్న లక్ష్మణరావు గెలువు కోసం అన్ని పౌర సంస్థలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడానికి సదస్సులు, చర్చా గోష్టులు నిర్వహించడం, పుస్తకాలను ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని కలిగిస్తున్న కె.ఎస్. లక్ష్మణరావు శాసనమండలిలో కొనసాగాలని కోరారు. విభజిత ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడడానికి – కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకోవడానికి ప్రజల వాణిని శాసనమండలిలో ప్రతి ధ్వనించడానికి కె.ఎస్.లక్ష్మణరావుని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని వివరించారు. ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి. మల్లికార్జునరావు ప్రసంగిస్తూ ప్రజా క్షేత్రంలో, ప్రజా ఉద్యమాలలో నిరంతరం కనిపించే అతి కొద్ది మంది నాయకులలో కె.ఎస్.లక్ష్మణరావు ఒకరిని, ప్రజా సమస్యలపై జరిగే ధర్నాలు, ప్రదర్శనలు, నిరసన ర్యాలీలలో పాల్గొంటూ అనేక సందర్భాలలో అరెస్టు అయిన కె.ఎస్.లక్ష్మణరావుని పట్టభద్రుల ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాటి. సేవ కుమార్, డా జాన్ బాబు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, బ్యాంకు యూనియన్ నాయకులు ఎం. సాంబశివరావు, జనవిజ్ఞాన వేదిక నేత గోరంట్ల వెంకట్రావు, కావు శ్రీనివాస్, పాములు రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్ర బడ్జెట్లో ఇళ్ల స్థలాలకు రూ.10 వేల కోట్లు కేటాయించాలి

**● ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి ● 3 నెలల్లోగా టిడ్కో ఇళ్లు స్వాధీనపరచాలి ● విశాఖ ఉక్కు కోసం 14న ఆందోళనలు ● సిపిఐ రాష్ట్ర సమావేశం తీర్మానం ● పేదల ఇళ్ల స్థలాల సమస్యలపై ప్రధాన దృష్టి ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈనెల 28వ తేదీన ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో పేదల ఇళ్ల స్థలాల కోసం రూ.10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రతి ఇంటికీ రూ.5లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు మూడు నెలల్లో కేటాయించాలని సీపీఐ సమావేశం తీర్మానించింది. రాష్ట్ర బడ్జెట్లో రూ.3లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నప్పుడు..పేదల ఇళ్ల స్థలాల కోసం రూ.10వేల కోట్లు కేటాయించడం సముచితమని అభిప్రాయం వ్యక్తం చేసింది. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, పట్టణ, నగర కార్యదర్శుల జూమ్ మీటింగ్ సోమవారం జరిగింది. విజయవాడ చంద్రం బిల్డింగ్ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవ్వగా, సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అధ్యక్షత వహించారు. జిల్లాల వారీగా పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సీపీఐ సభ్యత్వం, పేదలకు ఇళ్ల స్థలాలు, భూపోరాటాలు, మార్చి 23 నుంచి ఏప్రిల్ వరకు సీపీఐ ప్రచార కార్యక్రమం, రైతు సమస్యలపై ఆందోళన, సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా జాతీయ సదస్సు అంశాలపై చర్చించారు. అనంతరం సీపీఐ రామకృష్ణ అజెండాలో పొందుపరిచిన అంశాలను సభ్యులకు వివరించి, వారి నుంచి అభిప్రాయాల్ని స్వీకరించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదల ఇళ్ల స్థలాల కోసం రూ.10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యలపై బాధితుల నుంచి పార్టీలకు అతీతంగా అర్జీల సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, పార్టీ శ్రేణులు పూర్తిగా భాగస్వాములు కావాలని కోరారు ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోనే ఇళ్ల స్థలాల సమస్యలు అధికంగా వెలుగు చూస్తున్నాయని, దిశగా పార్టీ శ్రేణులు చేపట్టిన అర్జీల సేకరణ ప్రక్రియలో స్పష్టమైందన్నారు. ఇళ్ల స్థలాల సమస్య 90 శాతం పట్టణాల్లోనే తీవ్రంగా ఉందని, సమస్యలున్న చోటకు పార్టీలకు అతీతంగా లబ్దిదారులను చైతన్యవంతుల్ని చేయడం,వారితో అర్జీలు రాయించడం వల్ల మంచి స్పందన వచ్చిందన్నారు. ఇప్పటికే చాలా జిల్లాల్లో లబ్దిదారులతో కలిసి పార్టీ శ్రేణులు కలెక్టరేట్కు వెళ్లి వినతులిచ్చారని గుర్తుచేశారు. ఎక్కడెతే పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు పూర్తిగా, ఇంటింటా వెళ్లిన చోటే మంచి స్పందన వచ్చిందన్నారు. అనంతపురంజిల్లా తాడిపర్తి, విశాఖజిల్లాలో లబ్దిఆదారులతో నిరసనలు చేపట్టడం ఇందుకు ఉదాహరణగా రామకృష్ణ చెప్పారు. ఇళ్ల స్థలాల సమస్యలపై శ్రీసత్యసాయిజిల్లాలో మార్చిలో వేలాది మంది బాధితులు అర్జీలతో ఆందోళనకు సిద్ధమయ్యారని తెలిపారు. పేద ప్రజల దగ్గరకెళ్లి వారి ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికిగాను, సమీకరించుకునేందుకుగాను ఇది మంచి అవకాశమని, ఇందుకోసం ఇళ్ల స్థలాల సాధన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, ప్రజల సమస్యలే పరిష్కారం దృష్టిగా ముందుకెళ్లాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ మినహా అన్ని ప్రజా సంఘాలు ఇళ్ల స్థలాల సమస్యలపై భాగస్వాములు కావాలని సూచించారు. కార్మిక వర్గాలు, మధ్యతరగతి వర్గాలు ఆర్థిక పోరాటాల రీత్యా మన జెండాలు పట్టుకోవాలని కోరారు.

## శ్రీశైలం మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీశైలం, ఫిబ్రవరి 24: శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు అందిస్తున్న సేవలు, ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి దగ్గరుండి సమీక్షించారు. శివ భక్తుల క్యూలైన్లోకి వెళ్లి స్వయంగా పరిశీలించిన మంత్రి, భక్తులకు కల్పించిన సదుపాయాలను అడిగి తెలుసుకుని, వారి యోగక్షేమాలను మరింత మెరుగుపరిచేందుకు అధికారులకు సూచనలు అందించారు. ఇప్పటివరకు ఎదురైన చిన్న చిన్న పొరపాట్లు కూడా పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. అదనంగా, భక్తులు ఇరుముడిని విరమించే ప్రదేశాన్ని విస్తరించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శివ భక్తుల కోసం చేపట్టిన మహాశివరాత్రి ప్రత్యేక ఏర్పాట్లను అడుగు అడుగునా పరిశీలించిన మంత్రి, భక్తుల అభిప్రాయాలను స్వీకరించి, మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భక్తులకు విశేష అనుభూతి కలిగేలా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్టు ఆయన హామీ ఇచ్చారు.ఏర్పాట్లు పరిశీలించిన వారిలో మంత్రి ఆనం తో పాటు శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## జగన్పై అనర్హత వేటు?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు బడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్ ఇచ్చారు. ఈ రోజు అంటే.. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం కస్టమరీ సెషన్ మాత్రమేనని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డ్గా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్కు హాజరైన.. అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు.. సమావేశాలకు హాజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది. దీంతో జగన్ మెడపై 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత కత్తి వేలాడుతున్నట్లు అయింది.

## మార్చి 19 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 19వ తేది వరకు కొనసాగనున్నాయి.. మొత్తం 15 రోజులు అసెంబ్లీ నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. నేడు స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన జరిగిన బిజినెస్ ఎడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.. మార్చి 19కి బడ్జెట్ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయం %–% అవసరమైన మరో రెండ్రోజులు సభ నిర్వహించుకునేలా వెసులుబాటు కల్పించారు. అందుకు మార్చి 20, 21 తేదీలను రిజర్వ డేలుగా ఉంచారు. ఇక అసెంబ్లీలో ఈ నెల 28 వ తేదిన బడ్జెన్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు.. దీనిపై మరుసటి రోజు నుంచి చర్చ జరగనుంది. అలాగేఈ 15 రోజుల సమావేశాలలో ప్రభుత్వం వివిధ బిల్లులను ప్రవేశపెట్టనున్నారు.

## వంశీకి పోలీస్ కస్టడి లాయర్ సమక్షంలో విచారణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మూడు రోజుల పోలీస్ కస్టడీ విధించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో డీటీపీ ఆపరేటర్ సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఎస్సీ ఎస్టీ కోర్టు వంశీని కస్టడీకి అనుమతింది. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారణ చేపట్టనున్నారు. లాయర్ సమక్షంలో వంశీని విచారించాలని కోర్టు అనుమతించింది. అలాగే ఉదయం, సాయంత్రం మెడికల్ టెస్ట్ లు చేయాలని సూచించింది.

## జగన్ జర్మనీ కాదు.. పవన్ గోవా వెళ్లాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ అధినేత వైఎస్ జగన్ తనకు విపక్ష నేత హోదా కావాలని పదే పదే ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ఇదే కారణంతో ఆయన ఏడు నెలలుగా అసెంబ్లీకి కూడా రాకుండా ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ఇవాళ అసెంబ్లీకి వచ్చినా గవర్నర్ ప్రసంగం ప్రారంభం కాగానే నిరసనకు దిగి అసెంబ్లీకి మరోసారి బాయ్ కాట్ చేసి వెళ్లిపోయారు. దీనిపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ విపక్ష నేత హోదా కావాలంటే జర్మనీకి వెళ్లాలని ఉచిత సలహా ఇచ్చారు. ఓట్ల శాతం ఆధారంగా విపక్ష నేత హోదా కావాలంటే జర్మనీకి వెళ్లాలని, ఎందుకంటే అసెంబ్లీలో సీట్ల పరంగా చూస్తే వైసీపీ కంటే జనసేనే పెద్ద పార్టీ అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. దీనిపై వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందిస్తూ పవన్ కు ఘాటు కౌంటర్ ఇచ్చారు. పవన్ సీఎం కావాలంటే గోవా వెళ్లాల్సిందేనని తేల్చిచెప్పేశారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ను ట్యాగ్ చేస్తూ ఎక్స్ లో అంబటి రాంబాబు ఓ పోస్టు పెట్టారు. ఏపీలో ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ సీఎం కావాలంటూ జనసైనికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. తాజాగా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ టీడీపీ నేతలు ఓ వాదన తీసుకు వచ్చినప్పుడు కూడా పవన్ ను సీఎం చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే డిప్యూటీ సీఎం లేకుండా కేవలం సీఎం మాత్రమే ఉన్న చిన్న రాష్ట్రం గోవాకు వెళ్లాలంటూ అంబటి డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అంబటి కామెంట్స్ పై జనసైనికులు సోషల్ మీడియాలో కౌంటర్లు వేస్తున్నారు.

# కోహ్లీ దుబాయ్లో రికార్డ్ కొడితే..మాజీ సీఎం తెలంగాణలో రికార్డ్ కొట్టారు



● అసెంబ్లీకి బీఆర్ఎస్ అధినేత రాకపోవడం కూడా రికార్డే
● కేసీఆర్‌పై కొండా సురేఖ సెటైరికల్ ట్వీట్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్గా మారింది. కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై పలు వ్యాఖ్యలు చేశారు మంత్రి సురేఖ. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. ఎక్స్ వేదికగా కేసీఆర్పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇంతకీ మంత్రి సురేఖ చేసిన కామెంట్స్ ఏంటి.. కేసీఆర్పై విసిరిన పంచ్ డైలాగ్స్ ఇలా ఉన్నాయి. దుబాయ్ వేదికగా పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు మంత్రి సురేఖ.
6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదావు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

# బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను పట్టించుకోలేదు

● అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు ● ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీప కాదు ● పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారు ● తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చింది ● అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం ● నిజామాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీపే కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలేదు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నాం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుంచి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది. వారు రాగానే బొక్కలో వేస్తాం. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. కాగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారు. ఉన్న ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టలేని బోడి పార్టీ ఉప ఎన్నికల్లో తడాఖా చూపిస్తారట. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంలో కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు. మాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎన్నికల నగారా

● ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ● ఏపీలో 5, తెలంగాణలో 5 స్థానాలకు ఎన్నికలు ● మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ ● మార్చి 10న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం ● 11న నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహరణ ● మార్చి 20న పోలింగ్..

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఏపీలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావు పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ను విడుదల చేసింది.

## తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు

# భారీ మెజారిటీతో గెలవాలి!

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నేతలతో మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి: ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రచారానికి అతితక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతిఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందురోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కి కిషన్ లేఖ

● ఫీజు రీయంబర్స్ మెంట్, ఉద్యోగుల రిటైర్డ్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి ● ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదంటూ విమర్శ



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.

14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్క్యాష్మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రోటీన్గా జరిగే వ్యవహారమన్నారు కిషన్ రెడ్డి. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు కిషన్ రెడ్డి. అంతేకాకుండా..ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది (2024) 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి.

నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం? జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు.

దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదావు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదావు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి.

# మిర్చి రైతులకు శుభవార్త

● కనీస ధర రూ. 11,781కి కొనుగోలు చేయాలని నిర్ణయం ● మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం సాయం
● ఎగుమతులు తగ్గిపోవడంతో పడిపోయిన ధర ● రైతుల కోసం కేంద్రం వద్ద చర్చలు జరిపిన కేంద్ర మంత్రులు




అమరావతి : ఏపీలో మర్చిధరలు పడిపోవడంతో రైతుల్ని ఆదుకోవడానికి కేంద్రాన్ని చంద్రబాబు రంగంలోకి దించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కనీస ధరను రూ. రూ. 11,781 గా నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్వింటా మిర్చికి ఈ ధర వర్తిస్తుంది. ధరలు భారీగా పడిపోవడంతో రైతులు నష్టానికి అమ్ముకుంటున్నారు. ఇక నుంచి సాగు ఖర్చు.. అమ్మకవు వ్యయం మధ్య వ్యత్యాన్ని కేంద్రం చెల్లిస్తుంది.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

ఏపీలో దాదావు 4 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లుగా ప్రభుత్వ వర్గాలుచెబుతున్నాయి. ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షలు పెట్టుబడి ఖర్చులవుతాయి. ఓ ఏడాది క్వింటాల్ గరిష్టంగా రూ.26 వేల వరకు వెళ్లడంతో రైతులు ఈసారి కూడా అధిక ధరలు వస్తాయన్న భావనతో భారీగా సాగు చేశారు. 2024 మార్చి తర్వాత ధర రూ.20వేల నుంచి సగానికి పడిపోవడంతో రైతులు మళ్లీ ధరలు పెరుగుతాయనే ఆశతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. అప్పటి నుంచి ధరలు ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో 30 లక్షల బస్తాలకు పైగా స్టోరేజీల్లోనే మిగిలిపోయింది. ఇప్పుడు పదిలక్షల బస్తాల కొత్త పంట కూడా వచ్చి చేరడంతో మొత్తంగా దాదావు 40 లక్షల బస్తాలు కోల్డ్ స్టోరేజీల్లోనే ఉన్నాయి. ఈ కారణంగా కూడా ధరలు తగ్గుతున్నాయి. మిర్చి రైతులకు మేలు చేసేందుకు వారి పంటలకు సరైన ధర ఇప్పించేందుకు చంద్ర బాబునాయుడు ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రుల్ని కలిశారు. తర్వాత రామ్మోహన్ నాయుడు, పెమ్మసానిచంద్రశేఖర్ వంటి వారు కేంద్ర వ్యవసాయశాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. మద్దతు ధరను ప్రకటించేలా చేయగలిగారు. ఈ నిర్ణయంతో ధరలు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఎగుమతలపై కేంద్రం విధించిన కొన్ని ఆంక్షలను తొలిగిస్తే డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ దిశగా కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు.

# కాంగ్రెస్‌తోనే మహిళలకు న్యాయం

● మహిళల పేరుతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు
● ఏఐసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మహిళ న్యాయ సదస్సు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ దేశంలో మహిళాభిన్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని సేవలు అందించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం మహిళల కు న్యాయం చేయాలన్న సదుద్దేశంతో ఆరు గ్యారెంటీ లలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయడం, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇండ్ల కేటాయింపు ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను శిరీష సత్తూర్ ఆమెకు వివరించారు. అంతేకాకుండా మహిళా సాధికారతకు చేయవలసిన పలు కార్యక్రమాలు గురించి కూడా ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయపాటి నారాయణ, శేఖర్, మధు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు వసూలు చేయండి : ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి-సురేష్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సచివాలయంలోని రెండో బ్లాక్ లోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష చేశారు.

రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలు,నగర పంచాయతీల్లో పన్నుల వసూలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆస్తి పన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు తక్కువగా ఉండటంతో పట్టణ స్థానిక సంస్థలకు ఆదాయంలో భారీగా లోటు ఏర్పడిందని గుర్తించారు..ఈ సమస్యను అధిగమించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మార్చి నెలాఖరులోపు 100 శాతం పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు..పన్నుల వసూలుకు సంబంధించి పలు సూచనలు చేశారు.

మున్సిపల్ కమిషనర్లు ఖాళీ భూముల యాజమానుల వివరాలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నుంచి సేకరించి బకాయిదారులకు నోటీసులు అందించాలి.
ప్రతి మున్సిపాలిటీ లో పెండింగ్ పన్నుల జాబితా ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.
,వాట్సాప్ ద్వారా డిజిటల్ నోటీసులు పంపించి బకాయిల వివరాలు తెలియజేయాలి.
ఆన్లైన్ పేమెంట్ లింక్ తో పన్నులు చెల్లించేలా ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మున్సిపాలిటీల్లో మౌళిక వసతుల కల్పనలో పన్నుల ప్రాముఖ్యతను తెలియజేయాలి.
అత్యధిక పన్ను వసూలు చేసిన మున్సిపల్ కమిషనర్ల ను నగదు పురస్కారాలు,ఇతర ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.


# సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు

● ఎఎన్ఎం లను అలెర్ట్ చెయ్యండి
● జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులకు
సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్ ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనని సురక్ష యోజన కింద ప్రయోజనాల్ని పొందేందుకు వ్యక్తిగత సమాచారం అందించాలంటూ కొన్ని నకిలీ లింక్లు, సందేశాల ద్వారా మోసగిస్తున్న సైబర్ నేరగాళ్ల గురించి మాకు ఫిర్యాదులొస్తున్నాయని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్ తెలిపారు. ఈ మోసపూరిత సందేశాలు చట్టబద్ధమైనవంటూ వంభ్యపెడుతున్నారన్నారు. ప్రయోజనాల్ని పొందడానికి లింక్పై క్లిక్ చేయాలనీ, వ్యక్తిగత సమాచారాన్ని అందించాలనీ ప్రజల్ని అడగొచ్చు, అలాగే సైబర్ నేరస్థులు ఆరోగ్య శాఖ ప్రతినిధులుగా నటిస్తూ ఈ నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. పాలిచ్చే తల్లుల కోసం జనని సురక్ష యోజన పథకం కింద రూ.70 లక్షలు కేటాయించినట్లు వారు మోసగిస్తున్నారని, పాలిచ్చే మహిళల ఫోన్ నంబర్లివ్వాలని అంగన్వాడీ టీచర్లను అడుగుతున్నారని చెప్పారు. ప్రారంభంలో ప్రభుత్వ పథకం కింద రూ.15,000 అందిస్తున్నట్లు కీప్యాడ్ ఫోన్ల ద్వారా బాధితుల్ని సంప్రదించారని, తరువాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

# కేసీఆర్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ

## పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరవు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరవున లాయర్. లీగల్ హైర్ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను విచారణకు స్వీకరించిన కోర్టు.. కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే.. ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక.. పిటిషన్కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరవు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా? అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు.. సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 37AABCT0343B1ZX
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300,
Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిల నుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయిలు చెల్లింపులు జరుపలేదు అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచిలలో 03.03.2025,10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 08.03.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం: 22-4-23, లాలాపేట్, పాత బస్ స్టాండ్, నక్షత్ర ఫ్యాషన్స్ పక్కన, గుంటూర్-522003 (గుంటూర్ జిల్లా) (3489)**

అమరావతి(AP)(4548)- MSL- 6980, 7048, 7380, 7447, 7831, 7883, MHL- 1033, 1091, 1136, 1580, TON- 119, బాపట్ల(0701)- MSL- 36565, చెరుకుపల్లి(AP)(3353)- MSL- 21260, చిలకలూరిపేట(1059)- MAL- 12958, MSL- 32160, 32161, 32513, 34160, 34189, 34190, 34194, 34258, 34311, 34320, 34545, దాచేపల్లి(AP)(4640)- MAL- 2531, 2532, MSL- 6090, 6752, MHL- 377, MDL- 48, 117, SRS- 283, గుజ్జనగుండ్ల(AP)(5052)- MSL- 1546, 2311, గుంటూరు-అమరావతి రోడ్(3650)- MHL- 1056, 3065, 3321, గుంటూరు-బ్రిందవన్ గార్డెన్స్(4063)- MSL- 12349, 12874, 13058, 13068, గుంటూరు-కొత్తపేట్(3398)- MAL- 5482, MHL- 879, 2636, 2785, గుంటూరు(0526)- MSL- 44168, MHL- 495, SRS- 382, 383, LMS- 177, గుంటూరు-ఏటుకూరు రోడ్డు(0637)- MSL- 35385, 35812, MHL- 2212, 2225, గుంటూరు-పట్టాభిపురం(2014)- MSL- 18767, 19932, 20282, 21556, MHL- 1704, 1983, LMS- 311, కారెంపూడి(AP)(5104)- MSL- 1102, 1103, 1104, 1105, MHL- 458, 459, 494, TOS- 127, క్రోసుర్(AP)(5093)- MAL- 735, MSL- 396, 401, 827, 1565, 1685, MHL- 402, 403, TON- 45, మాచెర్ల(AP)(3561)- MAL- 7306, MSL- 20891, 22720, ZIP- 79, MHL- 2763, TOS- 63, మంగళ దాస్ నగర్(AP)(5092)- MSL- 1868, 1869, 2521, నరసరావుపేట(0734)- MAL- 5683, MSL- 17217, 18356, 18357, 18358, MHL- 501, 1480, 1624, 1714, 1924, పొన్నూర్(0816)- MSL- 30358, 30485, 30602, 30634, 31216, 31873, రేపల్లె(AP)(1819)- MSL- 21372, 21434, సత్తెనపల్లి(0714)- MSL- 20248, 20265, 20463, 20474, 20573, 20703, 21106, 21533, 21605, 21606, MHL- 948, 1140, 1231, 1232, 1282, 2415, LMS- 82, MLM- 97, 123, తెనాలి - ప్రకాశం రోడ్(1801)- MSL- 20286, 20512, 21569, MHL- 942, 943, 1313, తెనాలి(0528)- MSL- 31504, వినుకొండ(1009)- MSL- 18804, TON- 30,

**2వ వేలం తేదీ : 08.03.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 56-11-4, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, బందర్ రోడ్, విజయవాడ-పటమట, కృష్ణా-520010 (కృష్ణా జిల్లా) (9017)**

చల్లపల్లి(1994)- MSL- 23516, 23697, పేరుచెర్ల (గుంటూరు సబ్-అర్బన్)(5186)- MSL- 87, 1107, MHL- 396, 112, 397,

గమనిక:- వేలం వేసే తేదీ (03.03.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : గుంటూరు
Date : 25.02.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

సూర్య
సంపాదకీయం
విజయవాడ
మంగళవారం
25 ఫిబ్రవరి 2025

editpage@suryaa.com

*1855లో భారత దేశంలోనే అతి పురాతనమైన విభాగం "సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్" ఏర్పడింది. భారత రెవెన్యూ, ఆర్థిక శాఖల పరిధిలో పని చేస్తున్న సెంట్రల్ ఎక్సైజ్ లేదా సెంట్రల్ జిఎస్టీ శాఖ ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ టాక్స్, కస్టమ్స్ డ్యూటీ, నార్కొటిక్స్ డ్యూటీ, జీఎస్టీ లాంటి పన్నులను సక్రమంగా వసూలు చేయడంలో ప్రధాన భూమికను నిర్వహిస్తూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను కూడా అరికట్టడంలో తన వంతు కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది. 24 ఫిబ్రవరి 1944న "సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సాల్ట్ చట్టం-1944" ఏర్పడిన శుభ సందర్భానికి*

# దేశ ఆర్థిక పరిపుష్టికి సెంట్రల్ ఎక్సైజ్ ఊతం

*గుర్తుగా ప్రతి ఏట 24 ఫిబ్రవరిన దేశవ్యాప్తంగా "సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిం ది. ఈ వేదికగా సామాన్య ప్రజలకు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ పట్ల కనీస అవ గాహన కల్పించడంతో పాటు సదస్సులు, కార్యశాలలు, సాంస్కృతిక కార్య క్రమాలు, విద్యాలయాల్లో పోటీలు, అవార్డుల ప్రదానం లాంటివి నిర్వహిం చడం జరుగుతుంది. సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో నిష్టతో సేవలందించిన సిబ్బందిని గుర్తించి సన్మానాలు కూడా చేయడం అభినందనీయం. వస్తు ఉత్పత్తి పరిశ్రమల వ్యాపార లావాదేవీల్లో అవకతవకలను అరికట్ట డానికి, పారదర్శకత పెంచడానికి, సత్సాంప్రదాయాలను నెలకొల్పడానికి, సంబంధిత చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కృషి చేస్తున్నది. ఈ శాఖలో కస్టమ్స్ ఆక్ట్-1962, కస్టమ్స్ ట్రాఫిక్ ఆక్ట్-1975, సెంట్రల్ ఎక్సైజ్ ఆక్ట్-1944, సర్వీస్ ఆక్ట్ లాంటి చట్టాలను గట్టిగా అమలు చేయడంలో సెంట్రల్ ఎక్సైజ్ పాత్ర చాలా పెద్దది. ప్రస్తుతం అమలు అవుతున్న జిఎస్టీ అమలు 01 జూలై 2017 నుంచి అమలులోకి వచ్చింది. పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరిగితే ప్రభుత్వ ఆదాయం పెరిగి పేదరిక నిర్మూలనతో పాటు దేశాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలు తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు దేశ ఆదాయం భారీగా పెరగడం, వాటితో దేశ సుస్థిరాభివృద్ధి సుసాధ్యం కావడం జరుగుతుందని గమనించి అవినీతికి తావులేని ప్రభుత్వ యంత్రాంగాలు విధి నిర్వహణలో నిమగ్నం అయినపుడు నీతివంతమైన పాలన, పౌర సమాజం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. "ధనవంతున్ని కావాలని కలలు కనడం కన్న లక్ష్యాలను ఛేదిస్తూ విజయ తీరాలను ముద్దాడడం మిన్న" అని*

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గాని సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఆరోపణల నిగ్గు తేల్చాలి!

ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్ కొద్ది రోజుల క్రితం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్ ఐఎఎస్ రాజద్రోహానికి పాల్పడినట్లు, ఆయన వలన సంస్థకు వందల కోట్ల రూపాయలు నష్టం జరుగుతున్నదని మీడియా ముందుకు వచ్చి బహిరంగ ఆరోపణలు చేశారు.ఇదే విషయం ఆయన ముఖ్యమంత్రి గారికి నివేదిస్తే తనకు ఇంటెలిజెన్స్ ద్వారా పూర్తి సమాచారం ఉందని చెప్పినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి.అలాగే గత ప్రభుత్వం హయాంలో ఈ సంస్థలో పలు రకాలుగా దోపిడీ జరిగినట్లు పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వచ్చాయి. ఇలా ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటే ముఖ్యమంత్రి గారు మౌనంగా ఉంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయి? ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు మరింత ఆలస్యం చేయకుండా వెంటనే విచారణ జరిపించాలి. ముఖ్యమంత్రి గారు సమన్వయంతో పని చేసుకోమంటే ప్రజలు మరో విధంగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది! అసలు ఛైర్మన్ అధికారాలు ఏమిటి? ఆయన ఆదేశాలు ఇచ్చినా పాటించకపోవడం తప్పా కాదా? సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా దినేష్ కుమార్ ఐఎఎస్ రాజద్రోహానికి పాల్పడినట్లు ఛైర్మన్ బహిరంగంగా ప్రకటించారు, ముఖ్యమంత్రి గారు ఆ ఆరోపణలో నిజం ఉందా లేదా అన్నది తేల్చాలి కదా? నాకన్నీ తెలుసు, సమన్వయంతో పని చేసుకోమని ముక్తాయిస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత ప్రశ్నార్థకం అవుతుంది? బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్న ఒక ఐఎఎస్ అధికారి వలన వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటే ప్రజలకు జవాబుదారీ ఎవరు? ముఖ్యమంత్రా, సదరు ఐఎఎస్ అధికారా?? ముఖ్యమంత్రి గారు ఐఎఎస్ అధికారులను కట్టడి చేయలేకపోతున్నారన్న విమర్శలు పార్టీ కార్యకర్తల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఎవరినీ వదిలి పెట్టం అని చెబుతూ, అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరి పైనా చర్య తీసుకోకపోతే అధికారులు ఎవరినయినా లెక్క చేస్తారా? గత ప్రభుత్వంలో బాహాటంగా చట్టాలను కాలరాసి, కోర్టు ఆదేశాలను పాటించని ఈ ఐఎఎస్ లు కోర్టు మెట్లు ఎక్కిన ఉదంతాలు కోకొల్లలు. అటువంటి వారి మీద వల్లమాలిన ప్రేమ చూపిస్తూ పోతే భంగపాటు తప్పదు. గతం పునరావృతం అవుతుంది! ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు జవాబుదారీ, ఐఎఎస్ లు పాలకులకు జవాబుదారీ. ముఖ్యమంత్రి ఈ ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి అధికారులను నెత్తిన పెట్టుకుంటే అది సుపరిపాలన కాజాలదు!

**గరిమెళ్ల రామకృష్ణ, 7569972058**

# మొదటిరోజు ప్రజలకోరిక తీరనేలేదు

పాపం రఘురామరాజు గారి కోరిక తీరనే లేదు. అధ్యక్షా అనకుండానే జగన్ తప్పించుకోనిపోయాడు.. ఇది అయన ఒక్కడి కొరిక కాదు ...రాష్ట్రప్రజలు ఎక్కువమంది కోరికకూడా. రఘురామరాజు గారు స్పీకర్ చైర్ లో ఉన్నపుడు జగన్ లేచి అధ్యక్షా అనాలి ....రఘురామరాజు గారు వెంటనె " చాల్లే కుర్చొ " అనిఅనాలి అనిజనం అనుకునే కొరిక తీరలేదు. ఎందుకంటె రఘురామ రాజుగారు ఎంపీ గాఉన్నపుడు ఆయన్ని పోలీసులు తీసుకెళ్లి పెట్టిన హింస చాలా చాలా విచారకరం.జగన్ కు వ్యతిరేకంగా అయన ప్రతిరోజు రచ్చబండద్వారా , టీవి చానల్స్లో ఆనాటి ప్రభుత్వములో జరిగె ప్రజాస్వామ్య వ్యతిరేకచర్యలు ప్రజల్లోకి తీసుకరావటంలో ఆయనపాత్ర చెప్పుకోదగినది.అందుకె అయన స్పీకరు కావాలని , అయన స్పీకరుగా ఉన్నపుడు జగన్ లేచి అధ్యక్షా అంటే చాలులే కూర్చో అని రఘురామరాజు గారు అనటాన్ని చూడాలి అని జనంకోరుకున్నారు.అయితే ఈరొజు ప్రజల ఆకోరిక తీరకుండానే ఈరొజు అసెంబ్లీ జరిగింది ఈ 60 రోజులతరువాత మరలా ఇంతే జరుగుద్దేమో చూడాలి .

**నార్నెవెంకటసుబ్బయ్య 9290617819**

# ఎస్ఎల్‌బిసి సొరంగ ప్రమాద ఘటనలు పునరావృతం కాకూడదు




- టన్నెల్ పైకప్పు కూలి ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులు
- టన్నెల్ నుంచి కార్మికులను క్షేమంగా బయటకు తీసుకురావాలి
- సహాయక చర్యలను మరింత వేగంగా కొనసాగించాలి
- దేశ వ్యాప్తంగా ఈ తరహా ఘటనలు చాలానే జరుగుతున్నాయి
- ఎమర్జెన్సీ ఎస్కేప్ రూట్, రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచాలి

**తేజస్వి**
**హైదరాబాద్**

ఇప్పుడు ఎస్ ఎల్ బిసి సొరంగప్రమాద ఘటన తెలంగాణ రాష్ట్రాన్నే దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటన జరిగిన క్రమాన్ని గమనిస్తే శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ ఎల్ బి సి ) టన్నెల్లో ఫిబ్రవరి 22, 2025 ఉదయం 8:30 గంటలకు ఘోర ప్రమాదం చోటుచేసు కుంది. నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని 14వ కిలోమీటర్ ప్రాంతంలో, టన్నెల్ పైకప్పు మూడు మీటర్ల మేర కూలిపోవడంతో కార్మికులు ప్రమాదంలో చిక్కుకున్నారు. ఈ ఘటనలో దాదాపు 10 మంది గాయపడినట్లు సమాచారం, మరికొం తమంది లోపలే ఉండిపోయారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యలు జోరుగా కొనసాగుతున్నాయి.ప్రమాదం సంభవిం చిన సమయంలో సుమారు 40-45 మంది టన్నెల్లో పనిచేస్తున్నారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ శబ్దంతో భూమి కంపించినట్లు అనిపించిం దని, ఆపై పెద్దఎత్తున రాళ్లు, మట్టి పేరుకున్నాయని అధికారులు వెల్లడించారు. అప్రమత్తమైన కార్మికులు, ఇంజినీర్లు తక్షణమే పనిముట్లు వదిలేసి ప్రాణాలను రక్షించుకునేందుకు బయటకు పరుగులు తీశారు.

ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. సహాయక చర్యలను మరింత వేగంగా కొనసాగించాలని, గాయ పడిన కార్మికులకు అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటన స్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఎస్ఎల్‌బిసి విషయానికి వస్తే, ఈ ప్రాజెక్టును 2005లో ప్రారం భిం చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నల్లగొండ జిల్లాకు సాగు మరియు తాగునీరు అందించాలనే లక్ష్యంతో 44 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ను నిర్మించాల్సి ఉంది. అయితే, సాంకేతిక సమస్యలు, నిధుల కొరత వంటి కారణాలతో పనులు నిరాటంకంగా సాగలేదు. ఇటీవలే పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సహాయక చర్యలకు అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు.

ప్రస్తుతం రక్షణ చర్యలు నిరంతరాయంగా కొనసాగుతుండగా, టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను క్షేమంగా బయటకు తీసుకు రావడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు.ఇదంతా ఈ ఘటన కు చెందిన విషయాలు.కానీ ఇలాంటి ఘటనలు భారతదేశంలో ఇటీవ లి కాలంలో అనేకం జరిగాయి. వాటిలో సిల్క్‌బోర్డ్-బెంగళూరు మెట్రో టన్నెల్ ప్రమాదం (2022), ఉత్తరాఖండ్ సిల్క్యారా టన్నెల్ కుప్పకూలిన ఘటన (2023), హిమాచల్ ప్రదేశ్ టన్నెల్ ప్రమాదం (2019), కోల్కతా మెట్రో భూగర్భ ప్రమాదం (2018) కొన్ని. బెంగళూరు మెట్రో నిర్మాణంలో భాగంగా సిల్క్‌బోర్డ్ వద్ద భూగర్భ టన్నెల్ తవ్వకాల్లో నేలకింద నీటి లీకేజీ జరిగింది.నిర్మాణ పనులలోని పొరపాట్ల కారణంగా టన్నెల్ లోపలి గోడలు బలహీనపడి కొంతమేర కూలిపోయాయి. తక్కువ స్థాయిలో జరిగిన ప్రమాదం కావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు, కానీ పనులు ఆలస్యమయ్యాయి.ఇక రెండో ఘటన విషయానికి వస్తే , ఉత్తరాఖండ్లో చార్ధామ్ రహదారి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ అకస్మాత్తుగా కూలిపోయింది. 41 మంది కార్మికులు 17 రోజుల పాటు లోపలే చిక్కుకున్నారు. భారీ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి, ఆక్సిజన్, ఆహారం అందిస్తూ కార్మికులను కాపాడారు.భూగర్భం లోపల గాలి ప్రసరణ సమస్యలు, భూగర్భ నిర్మాణంపై తగిన అధ్యయనం జరపకపోవడం వల్ల ప్రమాదం జరిగినట్లు తేలింది. హిమాచల్లో రోహతాంగ్ టన్నెల్ నిర్మాణ సమయంలో కొండచరియలు విరిగిపడి ఐదుగురు కార్మికులు మరణించారు.భూగర్భ నిర్మాణ సమయంలో భూకంపం, వర్షపు నీరు చేరడం వంటి కారణాలు ప్రమాదానికి దారితీశాయి. కోల్కతా మెట్రో టన్నెలింగ్ సమయంలో పాత భవనాలు కూలిపోవడం వల్ల అనేక మంది గాయపడ్డారు. భూమిలో అనూహ్యమైన మార్పుల వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.ఇవి గత దశాబ్దంలో జరిగిన ప్రమాదకర ఘటనలు.

ఇలాంటి ప్రమాదాలు జరగడానికి అనేక కారణాలు ఉంటాయి. ప్రధానంగా, ప్రణాళికా లోపాలు, భౌగోళిక సమస్యలు, భద్రతా ప్రమాణాల్ని పాటించకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. భూగర్భ భౌగోళిక సమస్యలు విషయానికి వస్తే కొన్ని ప్రాంతాల్లో భూమి మృదువుగా లేదా బలహీనంగా ఉ ండటం వల్ల తవ్వకాలు చేయడం ప్రమాదకరం అవుతుంది. కొన్నిసార్లు భూమిలో ఖాళీ గుహలు (%ఝుజఔఅవం%) ఉ ండటంతో నిర్మాణం కుంగిపోవచ్చు. ఇసుక నేలలు, మడిస్థలం ఉ న్న చోట్ల సరైన స్థిరీకరణ లేకపోతే భవిష్యత్తులో టన్నెల్ కూలిపోవచ్చు కూడా. సాంకేతిక లోపాల వల్ల కూడా ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవచ్చు. భూగర్భ నిర్మాణం ప్రారంభించే ముందు సక్రమమైన సర్వేలు, భూగర్భ అధ్యయనాలు జరగకపోవడం వల్లబీ ఇంజినీరింగ్ లోపాలు, భద్రతా పరిమితులను సరైన విధంగా లెక్కించకపోవడం వల్ల, నిర్మాణ పనుల్లో నాణ్యత లేని కాంక్రీట్, ఉక్కు ఉ పయోగించడంబీ ఇటువంటి కారణాల వల్ల కూడా ఇలాంటి ప్రమాదకర ఘటనలు సంభవిస్తాయి. ప్రకృతి విపత్తులు కూడా ఒక కారణం కావొచ్చు. భూకంపాలు,కఠిన వాతావరణ పరిస్థితులు కూడా కారణం కావొచ్చు. భూకంప ప్రభావంతో భూమిలో ఆకస్మిక మార్పులు సంభవించి, టన్నెల్ గోడలు చీలిపోవచ్చు. అకాల వర్షాలు, వరదలు టన్నెల్ నిర్మాణంలో నీరు చేరేలా చేసి గోడలను బలహీనపరచవచ్చు. భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం కూడా ఒక కారణం. నిర్మాణ సమయంలో అప్రమత్తత లేకపోవడం అంటే కార్మికులకు సరైన భద్రతా గడియారాలు, హెల్మెట్లు లేకపోవడం ప్రాణ నష్టానికి దారితీస్తుంది. పర్యవేక్షణ లోపం ఒక కారణం. పనుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించకపోవడం, అణుచివేసిన గందరగోళ నివేదికలు ప్రమాదానికి దారి తీస్తాయి. సంవత్సరాలుగా నిర్వహణ లేకపోవడం ఇంకో కారణం. త టన్నెల్కు సరైన నిర్వహణ లేకుంటే భవిష్యత్తులో ప్రమాదాలకు కారణమవు తాయి. ఎమర్జెన్సీ ప్లాన్స్ లేకపోవడం అంటే ప్రమాదం జరిగినప్పుడు తక్షణ సహాయ చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు లేకపోవడం మరిన్ని ప్రాణనష్టాలకు దారితీస్తుంది. ఆధునిక సాంకే తికత వాడ కంలో లోపం వల్ల కూడా ఇలాంటివి జరగడానికి ఆస్కారం ఉంటుం ది. ఇప్పుడు అందుబాటులో ఉన్న స్మార్ట్ సెన్సార్లు, భూగర్భ భద్రతా పరికరాలను ఉపయోగించకపోవడం వల్ల ప్రమాద సూచనలను ముందుగా గమనించలేకపోతున్నారు. ఇలాంటి ఘటనలను భవిష్యత్తు లో జరగకుండా నివారించాలంటే భూగర్భ నిర్మాణానికి ముందు పూర్తి స్థాయిలో భౌగోళిక అధ్యయనం చేయాలి.సాంకేతిక మార్గదర్శ కాలు పాటిస్తూ టన్నెల్ భద్రతను నిర్ధారించుకోవాలి. అత్యాధునిక సెన్సార్ టెక్నాలజీ, సేఫ్టీ మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. ఎమర్జెన్సీ ఎస్కేప్ రూట్, రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచాలి.

ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి, నిర్మాణ పనుల్లో ఉన్న ప్రతి చిన్న అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. టన్నెల్ నిర్మాణానికి ముందు గణనీయ-ంమైన పరిశోధన, భూగర్భ అధ్యయనం తప్పనిసరి. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, కార్మికులకు తగిన శిక్షణ అందించడం వల్ల భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు తగ్గించవచ్చు. ఇక తెలంగాణలో ఈ ఎస్ ఎల్ బి సి సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కూడా గత ప్రమాదకర ఘటనల్లో రక్షించబడినట్టే రక్షించబడాలని కోరుకుందాం.

# బ్యాంకింగ్ రంగం సామాజిక బాధ్యత

- నేటికీ కోట్లాది మంది ప్రజలకు చేరువ కాని బ్యాంకింగ్ వ్యవస్థ
- రుణ విధానాలు సమాజంపై ప్రభావం చూపే విధంగా ఉండాలి
- పర్యావరణ పరిరక్షణలో బ్యాంకులు ముఖ్యమైన పాత్ర పోషించాలి
- సామాజిక అభివృద్ధికి విశేషంగా సహాయపడుతున్న బ్యాంకులు
- కొన్ని బ్యాంకులు తమ స్థిరత విధానాలపై అతిగా ప్రచారం

**డా. కోలాహలం రామకిషోర్**
**9849328496**




బ్యాంకులు ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ, ఆర్థిక వృద్ధిని, సామాజిక స్థిరత్వాన్ని, స్థిరమైన అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. ప్రధానంగా వాణిజ్య లాభాల కోసం పనిచేసే బ్యాంకులు బాధ్యతలు కేవలం ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాదు. సామాజిక బాధ్యతగా బ్యాంకులు ఆర్థిక సమీకరణాన్ని, నైతిక రుణ విధానాలను, సుస్థిర పర్యావరణ స్థిరత్వాన్ని, ప్రోత్సహించాలి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థకు చేరువ కాలేకపోతున్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బ్యాంకింగ్ సేవలకు ప్రజ లు దూరంగా ఉంటున్నారు. దీనిని అధిగమించేందుకు బ్యాంకులు తమ శాఖలసంఖ్యను విస్తరించడంతో పాటు డిజిటల్ బ్యాంకింగ్, మైక్రోఫైనాన్స్ వంటి సేవలను కూడా అందుబాటులోకి తేవాలి. భారతదేశంలోని "జనధన్ యోజన", కెన్యాలోని "ఎం-పెసా" వంటి కార్యక్రమాలు ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యన్ని పెంచి పేదరిక నిర్మూలనకు తోడ్పడ్డాయి.

బ్యాంకుల రుణ విధానాలు సమాజంపై ప్రభావం చూపే విధంగా ఉండాలి. సామాజికంగా హానికరం కాకుండా ఉపయోగకరమైన రంగాలకు ఆర్థిక మద్దతును అందించాలి. ప్రపంచంలోని అనేక బ్యాంకులు బొగ్గు ప్రాజెక్టులకు పెట్టుబడులను తగ్గించి, పునరుత్పాదక ఇంధన రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. సమ సమానత్వ విధానాలను అమలు చేయడంలో కొన్ని బ్యాంకులు ముందుంటే, కొన్ని బ్యాంకులు వాస్తవానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాయనే విమర్శ లు కూడా ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో బ్యాంకులు ముఖ్యమైన పాత్ర పోషించాలి. గ్రీన్ బాండ్లు, స్థిరమైన రుణాలు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులపై పెట్టుబడులు పెట్టడం ద్వారా పర్యావరణ హితమైన బ్యాంకింగ్ వ్యవస్థను ప్రోత్సహించవచ్చు. పత్రరహిత బ్యాంకింగ్, శక్తి సామర్థ్యమైన శాఖలు, కార్బన్ న్యూట్రల్ కార్యక్రమాల ద్వారా బ్యాంకులు తమ పర్యావరణ ముద్రను తగ్గించుకోవచ్చు. అయితే, కొన్ని బ్యాంకులు తమ స్థిరత విధానాలను అతిగా ప్రచారం చేసి, వాస్తవానికి అవి అంతగా అమలు చేయకపోవడం గ్రీన్ వాషింగ్కు ఉదాహరణగా పేర్కొనబడుతోంది. సమగ్ర పరిపాలన, నైతిక ప్రమాణాలు బ్యాంకింగ్ వ్యవస్థలో నమ్మకాన్ని పెంచుతాయి. 2008 ఆర్థిక మాంద్యంలో, నిర్లక్ష్య రుణ విధానాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు బ్యాంకులు పార దర్శ కతను పాటించి, సమర్థమైన పరిపాలనా విధానాలను అమలు చేయాలి. స్వతంత్ర బోర్డు పర్యవేక్షణ, విజిలెన్స్ విధానాలు, అవి నీతిని నివారించేందుకు ఏర్పాటు చేసిన నిబంధనలు బ్యాంకింగ్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా మార్చగలవు. సామాజిక అభి వృద్ధి కి బ్యాంకులు విశేషంగా సహాయపడతాయి. విద్య, ఆరోగ్యం, స్థానికాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులు పెట్టి సమాజానికి మేలు చేకూర్చేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ ఆర్) కార్యక్రమాలను అమలు చేయాలి. ప్రజలకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కల్పించడం, విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం, ఎదలక సహాయనిధులు ఏర్పాటు చేయడం, చిన్నతరహా వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం వంటి కార్యక్రమాలు బ్యాంకింగ్ వ్యవస్థలో సామాజిక బాధ్యతను నిరూపిస్తాయి. అయితే, కొన్నిసార్లు ఇవి కేవలం ప్రచార కార్యక్రమాలుగా మిగిలిపోతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి.

బ్యాంకులు తమ లాభాలకంటే సామాజిక సేవలను ప్రాధాన్య అంశాలుగా తీసుకోవాలి. ప్రజలకు అవసరమైన సమయంలో సరసమైన రుణాలు అందించడం, అధిక వడ్డీలను తగ్గించడం, పేదవర్గాలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి సభ్యులుగా తీసుకురావడం అవసరం. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత లాభాలపై ఎక్కువ దృష్టి పెట్టడం ఎలా తీవ్ర ప్రభావం చూపించగలదో ప్రపంచం చవిచూసింది. పన్నుల ఎగవేత, నియంత్రణ సమస్యలు బ్యాంకింగ్ రంగంలో ఉండాల్సిన నైతికతపై అనేక ప్రశ్నలు లేవనెత్తాయి.

సమాజానికి సేవ చేయాలనే నిజమైన నిబద్ధత లేకుండా బ్యాంకులు నిజమైన మార్పును తీసుకురాలేవు. బ్యాంకింగ్ వ్యవస్థ సమాజానికి మేలు చేయాలంటే, కఠిన నియంత్రణలు, పారదర్శక విధానాలు, బలమైన నైతిక ప్రమాణాలు పాటించటం అనివార్యం. భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థ మరింత స్థిరంగా, సమానంత్వం ప్రాతిపదికపై ఆధారపడి ఉండాలంటే, బ్యాంకులు సమాజపట్ల మరింత బాధ్యతగల విధి విధానాలను అనుసరించక తప్పదు.

# మళ్లీ తెరపైకి వచ్చిన సరిహద్దు వివాదం

- కర్ణాటక, మహారాష్ట్ర మధ్య రేగిన చిచ్చు
- మహా బస్సులపై కన్నడిగుల దాడులు
- ముందు జాగ్రత్త చర్యగా బస్సుల రాక పోకల నిలిపివేత
- సరస్పర దాడులతో ఇరు రాష్ట్రాలలో ఉద్రిక్తతలు
- ఇప్పటికే పలువురిని అరెస్టు చేసిన పోలీసులు

**- బి.వి. రమణ**
**94407 40015**

బెళగావిపై కర్నాటక, మహారాష్ట్ర మధ్య మళ్లీ చిచ్చురేగుతోంది. రెండు రాష్ట్రాల మధ్య ఏండ్లుగా నడుస్తున్న సరిహద్దు వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. మరాఠీలో బదులివ్వనందుకు శుక్రవారం బెళగావిలో కర్నాటకకు చెందిన ఓ కండక్టర్ కు చితకబాదారు. దీనికి ప్రతిగా శనివారం కర్నాటకలోని చిత్రదుర్గలో మహారాష్ట్రకు చెందిన కండక్టర్ పై కొందరు దాడి చేసి నల్ల రంగును పూశారు. ఈ రెండు దాడులతో రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ముందు జాగ్రత్త చర్యగా ఇరు రాష్ట్రాల మధ్య బస్సు సర్వీసులను నిలిపివేశారు.

బెళగావిలో శుక్రవారం కర్నాటక కండక్టర్ పై జరిగిన దాడి తాజా ఉద్రిక్తతలకు కారణం అయ్యింది. ప్యాసింజర్ కు మరాఠీలో బదులివ్వనందుకు కొందరు కండక్టర్ పై దాడికిపాల్పడ్డారు. కండక్టర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం..ఓ బాలిక తనకు టికెట్ కావాలని మరాఠీలో అడిగింది. అయితే తనకు మరాఠీ రాదని కన్నడలో చెప్పాలని కండక్టర్ చెప్పారు. దీంతో బాలిక, ఆమెతో వచ్చిన వ్యక్తిపై దాడి చేశారని కండక్టర్ తెలిపారు. ఈ క్రమంలో కొందరు బస్సును ఆపి కండక్టర్ పై దాడికి పాల్పడటంతో ఉద్రిక్తత పెరిగింది. ఘటనకు సంబంధించి నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కండక్టర్ పై కూడా పోక్సో కేసు నమోదు అయ్యింది. తనపై అనుచితంగా ప్రవర్తించాలని బాలిక కంప్లెయింట్ చేసింది. ఈ ఘటనకు ప్రతీకార చర్యగా కర్నాటకలోని చిత్ర దుర్గ జిల్లాలో మహారాష్ట్రకు చెందిన కండక్టర్ పై కొందరు దాడి చేసి ఇంకును పూశారు. మరాఠీలో బదులివ్వనందుకు శు క్రవారం బెళగావిలో కర్ణాటకకు చెందిన ఓ కండక్టర్ను చితకబాదారు. ఇందుకు ప్రతిగా శనివారం కర్ణాటకలోని చిత్రదుర్గలో మహారాష్ట్రకు చెందిన కండక్టర్పై కొందరు దాడి చేసి, నల్ల రంగు పూశారు. ఈ రెండు దాడులతో రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ముందు జాగ్రత్త చర్యగా ఇరు రాష్ట్రాల మధ్య బస్సు సర్వీసులను నిలిపివేశారు. ఘటనకు సంబంధించి పలువురిని పోలీసులు అరెస్టు చేశారు.

బెళగావి ప్రాంతంలో కర్నాటకలోనే ఉన్నప్పటికీ ఇక్కడ మరాఠీల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. భాష ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు సమయంలో బెళగావితోపాటు పలు సరిహద్దు గ్రామాలను తప్పుగా కర్నాటకకు అప్పగించాలని మహారాష్ట్ర వాదిస్తుంది. అయితే దీనిని కర్నాటక ప్రభుత్వం తిరస్కరిస్తూ వస్తోంది. ఆ ప్రాంతం తమదే అంటూ గట్టిచెప్పేందుకు ఆ ప్రభుత్వం అక్కడ సువర్ణ విధాన సౌధను నిర్మించి ఏడాదికి ఒకసారి సమావేశం నిర్వహిస్తోంది. 1966లో మహాజన్ కమిషన్ కర్నాటకకు అనుకూలంగా రూలింగ్ ఇచ్చింది. అయితే ఈ నిర్ణయాన్ని తిరస్కరించిన మహారాష్ట్ర సర్కార్..2004లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అప్పటి నుంచి ఈ కేసు పెండింగ్ లోనే ఉంది.

భాషా సంబంధిత వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, కర్ణాటక మరియు మహారాష్ట్ర రెండింటిలోనూ దుర్మార్గులు ఉద్రిక్తతలను పెంచకుండా నిరోధించాలని రాష్ట్ర మంత్రులు ప్రజలకు పిలుపునిచ్చారు.



"కన్నడిగులు మరియు మరాఠీలు సామరస్యంగా జీవిస్తున్నారు. మీరు అనవసరంగా దానిని ఎందుకు భంగపరచడానికి ప్రయత్నిస్తున్నారు? రెచ్చగొట్టడం మానేయాలని నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని కర్ణాటక చట్టం మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్కె పాటిల్ విలేకరులతో అన్నారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు మరియు అల్లర్లు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సరిహద్దు వివాదం మధ్య ఐక్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, వారందరూ తోటి భారతీయులని గుర్తుంచుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి హెచ్సి మహదేవప్ప ఇరువైపుల ప్రజలను కోరారు.ఈ అభివృద్ధిని "చాలా దురదృష్టకరం" అని ఆయన అభివర్ణిస్తూ, "మనమందరం భారతీయులమని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు" అని అన్నారు.చాలా కాలంగా పరిష్కరించబడిన సమస్యను లేవనెత్తే ధోరణిని ఆయన ఖండించారు

# బిజినెస్

## వినియోగ కార్లకు పెరుగుతున్న ఆదరణ

భారతదేశంలోని ప్రముఖ ఫుల్-స్టాక్ యుజ్డ్ కార్ ప్లాట్ ఫామ్ అయిన స్పిన్నీ, తెలంగాణలోని ప్రీ-ఓన్డ్ కార్ మార్కెట్లో గణనీయమైన మార్పును చూస్తోంది, ఇది అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు , పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల నమ్మకం ద్వారా నడపబడుతుంది. ఆన్ లైన్ కార్ల కొనుగోళ్లు 2024లో 34% వద్ద స్థిరంగా ఉన్నాయి, ఉపయోగించిన వాహనాల కోసం డిజిటల్ లావాదేవీలు చేయడంలో కొనుగోలుదారులు ఎంత నమ్మకంగా ఉన్నారో ఇది వెల్లడి చేస్తుంది. ఈ మార్పులో మహిళలు కీలకమైన తోడ్పాటుదారులుగా ఎదుగుతున్నారు, వారి వాటా 2022లో 9% నుండి 2024లో 17%కి పెరిగింది,



తెలంగాణ అంతటా కార్ల ప్రాధాన్యతలు కూడా అభివృద్ధి చెందుతున్నాయి. మారుతి సుజుకి, హ్యుందాయ్ మరియు టాటా అత్యంత ప్రజాదరణ పొందిన ఎంపికలుగా కొనసాగుతున్నప్పటికీ, క్విడ్ వంటి కొత్త మోడళ్లు 2024లో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి, గతంలో ఎలైట్ ఐ20 వంటి ఎక్కువమంది ఇష్టమైన మోడళ్లను ఇవి భర్తీ చేశాయి. ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ల డిమాండ్ కూడా 2022లో 19% నుండి 2024లో 25%కి పెరిగింది, ఇది సౌలభ్యం-ఆధారిత మొబిలిటీ సొల్యూషన్ల వైపు మార్పును సూచిస్తుంది.

## సముద్ర కమ్యూనికేషన్‌ను బలోపేతానికి ఎక్స్పాండ్

avantel
connect • create • conserve

హైదరాబాద్: న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్(NSIL) తో రూ. 43.25 కోట్ల (పన్నులతో సహా) విలువైన ఒక ఆర్డర్ పై అవాంటెల్ లిమిటెడ్ సంతకం చేసింది. ఈ ఒప్పందంలో భాగంగా ఎక్స్ పాండర్ ల కోసం 45,252 పరికరాల సరఫరా, ఏర్పాటు మరియు వాటిని పనిచేసేలా చేయటం ఉంటాయి, ఇవి భారతదేశ తీరప్రాంతాలలో భద్రతను పెంచడానికి ఫిషింగ్ నౌకలపై ఏర్పాటు చేయబడతాయి. అవాంటెల్ ఇప్పటికే 26,743 ఎక్స్పాండర్ యూనిట్ల సరఫరా మరియు వెసెల్ కమ్యూనికేషన్ , సపోర్ట్ సిస్టమ్ కోసం, గ్రౌండ్ సెగ్మెంట్ హబ్ ఏర్పాటు కోసం రెండు సరఫరా ఆర్డర్లను పొందింది. అవాంటెల్ లిమిటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ అబ్బూరి మాట్లాడుతూ, "మేము న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్తో మా భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నాము. ఈ ఆర్డర్ సముద్ర భద్రత, సామర్థ్యం కోసం కమ్యూనికేషన్ పరిష్కారాలను అందించే మా ప్రయత్నాలను బలోపేతం చేస్తుంది. మా ఎక్స్పాండర్ పరికరాలు భారతదేశ సముద్ర మౌలిక సదుపాయాల కోసం సాంకేతికతపై అవాంటెల్ దృష్టిని ప్రదర్శిస్తాయి" అని అన్నారు. అవాంటెల్ లిమిటెడ్ అధునాతన కమ్యూనికేషన్ ఉత్పత్తులు, రాడార్ వ్యవస్థలు మరియు నెట్వర్క్ నిర్వహణ సాఫ్ట్వేర్ అప్లికేషన్లను రూపొందించడం, అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడంలో ప్రత్యేకత కలిగి ఉంది, ప్రధానంగా ఏరోస్పేస్ మరియు రక్షణ రంగాలకు సేవలు అందిస్తుంది. కంపెనీ నైపుణ్యం ఉపగ్రహ కమ్యూనికేషన్లు (SATCOM), రాడార్ సబ్ సిస్టమ్ లు, సాఫ్ట్వేర్-డిఫైన్డ్ రేడియోలు (SDR\T) మరియు డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ వంటి వివిధ సాంకేతిక డొమైన్ లలో విస్తరించి ఉంది.

## మార్కెట్లకు 'బ్లాక్ మండే'

- రూ.4లక్షల కోట్ల సంపద ఆవిరి
- సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు .. నిఫ్టీ 200 పాయింట్లకు పైగా నష్టం



ముంబయి: దేశీయ మార్కెట్లపై బేర్ పట్టు కొనసాగుతోంది. ట్రంప్ టారిఫ్ భయాల నుంచి సూచీలు కోలుకోవట్లేదు. దీనికితోడు భౌగోళిక రాజకీయ పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మార్కెట్లను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. ఫలితంగా సోమవారం సెషన్లో సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. మార్కెట్లు ఏకంగా 8 నెలల కనిష్ఠాలకు పడిపోగా.. ఈ ఒక్క రోజే దాదాపు రూ.4లక్షల కోట్లకు పైగా మదుపర్ల సంపద ఆవిరైంది. నేటి ట్రేడింగ్లో సెన్సెక్స్ ఏకంగా 850 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 200 పాయింట్లకు పైగా కుంగింది.

**రోజంతా నష్టాలే..**

అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో ఈ ఉదయం 74,893 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ (Sensex).. రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఒక దశలో 900 పాయింట్లకు పైగా దిగజారి 74,387 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. చివరకు 856.66 పాయింట్లు నష్టపోయి 74,454.41 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 242.55 పాయింట్లు పతనమై 22,553.35 వద్ద ముగిసింది. డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ 4 పైసలు క్షీణించి 86.72 వద్ద స్థిరపడింది.

ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసీజీ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ముఖ్యంగా ఐటీ, లోహ,టెలికం సూచీలు 2 శాతం మేర కుంగాయి. నిఫ్టీలో విప్రో, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టాటా స్టీల్ షేర్లు నష్టాలను చవిచూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, హీరో మోటార్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి.

**మార్కెట్ పతనానికి కారణాలివే..**

విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఒక్క రోజే రూ.3,449.15 కోట్ల మేర పెట్టుబడులను విదేశీ మదుపర్లు వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరి మొత్తంలో రూ.23,740కోట్ల విదేశీ పెట్టుబడులు తరలిపోయాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్పీఐ అమ్మకాలు ఏకంగా రూ.లక్ష కోట్లు దాటడం గమనార్హం. ఈ ప్రభావం సూచీలపై తీవ్రంగా పడింది.

అమెరికాలో ట్రంప్ అధిక టారిఫ్ల అమలుతో అక్కడ ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదు కావొచ్చని, దాంతో బాండ్ల ప్రతిఫలాలు పెరిగి భారత్ వంటి వర్ధమాన విపణుల్లో విదేశీ మదుపర్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపబోరని బ్రోకరేజీ సంస్థ నోమురా అంచనా వేస్తోంది. ఇది సూచీల సెంటిమెంట్ను దెబ్బ తీసింది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నెలకొన్నాయి. ఇవి ఇప్పుడప్పుడే సద్దుమణిగేలా కన్పించట్లేదు.

ఇక, రూపాయి పతనం, అమెరికా డాలర్ రిజర్వు తగ్గడం, దేశీయంగా కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండటం, జీడీపీ వృద్ధిపై ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్ను బలహీనపరుస్తున్నాయి.

## ఉడాన్ షాపింగ్ ధోరణులపై కిరాణా కామర్స్ సర్వే




భారతదేశపు అతిపెద్ద ఈ-బిజినెస్-టు-బిజినెస్ ప్లాట్ఫామ్, ఉడాన్, ఈరోజు క్యాలెండర్ ఇయర్ 2024లో తమ ప్లాట్ఫామ్లో నిర్వచించిన షాపింగ్ ధోరణులను వెల్లడించింది. గత సంవత్సర కాలంలో భారతీయ రిటైలర్ల షాపింగ్ విధానాలు ఎలా మారిపోయాయో కీలకమైన పరిజానం అందిస్తుంది. వ్యాపార పనితీరులో కీలక విజయాలు, ప్రైవేట్ లేబుల్ స్వీకరణలో వేగవంతమైన వృద్ధి , ఎఫ్ఎంసి మరియు ఇతర కీలక విభాగాలలో అసాధారణమైన అనుబంధంతో, ఈ ట్రెండ్ కిరాణా పర్యావరణ వ్యవస్థపై ఉడాన్ యొక్క పరివర్తన ప్రభావాన్ని వెల్లడి చేస్తుంది.

"భారతదేశం అంతటా చిన్న రిటైలర్లకు సాధికారత కల్పించడానికి ఉడాన్ అభివృద్ధి చేసిన క్లస్టర్ ప్లేబుక్ విజయాన్ని హైలైట్ చేస్తూ స్థిరమైన వృద్ధితో ఇది మాకు ఒక నిర్వచించే సంవత్సరం" అని ఉడాన్ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ వైభవ్ గుప్తా అన్నారు. FMCGలో 85%+ వృద్ధి మరియు స్టేపుల్స్ ప్రైవేట్ లేబుల్స్ వ్యాపారంలో 250% వృద్ధితో, మేము కిరాణా వాణిజ్యాన్ని ప్రారంభించడమే కాకుండా దాని పరివర్తనను చురుకుగా నడిపిస్తున్నాము. కిరాణాల ద్వారా వేగంగా స్వీకరించడం చిన్న వ్యాపారాలకు అత్యంత విశ్వసనీయ eB2B భాగస్వామిగా ఉడాన్ అంగీకారాన్ని కూడా హైలైట్ చేస్తుంది. 2025 కోసం మేము ఎదురు చూస్తున్నప్పుడు, మా దృష్టి కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణ, కార్యాచరణ సామర్థ్యం మరియు స్థిరమైన విలువ సృష్టిపై ఉంది - భారత్ కిరాణా పర్యావరణ వ్యవస్థ యొక్క వెన్నెముకను బలోపేతం చేయడం మరియు రిటైల్ పంపిణీ యొక్క భవిష్యత్తును నడిపించడం" అని అన్నారు.

## గోల్డ్ లవర్స్‌కి భారీ షాక్

### వరుసగా పెరుగుతున్న గోల్డ్ రేట్స్



ఇటీవలి రోజుల్లో బంగారం ధరలు కొనుగోలుదారులకు భారీ షాక్ ఇస్తున్నాయి. రికార్డు స్థాయిలో దూసుకెళ్లిన గోల్డ్ రేట్స్.. తగ్గుముఖం మాత్రం పట్టడం లేదు. గత వారంలో వరుసగా ఐదు రోజులు పసిడి ధరలు పెరిగితే.. శుక్రవారం కాస్త తగ్గింది. మళ్లీ శనివారం పెరగ్గా.. ఆదివారం స్థిరంగా ఉంది. సోమవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. బులియన్ మార్కెట్లో సోమవారం (ఫిబ్రవరి 24) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1000 పెరిగి.. రూ.80,550గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.100 పెరిగి.. రూ.87,870గా కొనసాగుతోంది.


మరోవైపు వెండి ధరలు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి రోజుల్లో స్థిరంగా ఉన్న వెండి.. మరలా పుంజుకుంటోంది. నేడు బులియన్ మార్కెట్లో కిలో వెండిపై రూ.500 పెరిగి.. రూ.1,01,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి ఒక లక్ష ఎనమిది వేలుగా నమోదైంది. దేశంలో అత్యల్పంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబైలలో రూ.1,01,000గా కొనసాగుతోంది.

**22 క్యారెట్ల బంగారం ధరలు:**
హైదరాబాద్ - రూ.80,550
విజయవాడ - రూ.80,550
ఢిల్లీ - రూ.80,690
చెన్నై - రూ.80,550
బెంగళూరు - రూ.80,550
ముంబై - రూ.80,550
కోల్కతా - రూ.80,550
కేరళ - రూ.80,550

**24 క్యారెట్ల బంగారం ధరలు:**
హైదరాబాద్ - రూ.87,870
విజయవాడ - రూ.87,870
ఢిల్లీ - రూ.88,020
చెన్నై - రూ.87,870
బెంగళూరు - రూ.87,870
ముంబై - రూ.87,870
కోల్కతా - రూ.87,870
కేరళ - రూ.87,870

**కిలో వెండిధరలు:**
హైదరాబాద్ - రూ.1,08,000
విజయవాడ - రూ.1,08,000
ఢిల్లీ - రూ.1,01,000
ముంబై - రూ.1,01,000
చెన్నై - రూ.1,08,000
కోల్‌కతా - రూ.1,01,000
బెంగళూరు - రూ.1,01,000
కేరళ - రూ.1,08,000

## జాన్సన్ కంట్రోల్స్-హిటాచిల హెచ్వీఏసీ శిక్షణ



న్యూఢిల్లీ: జాన్సన్ కంట్రోల్స్-హిటాచీ ఎయిర్ కండిషనింగ్ ఇండియా లిమిటెడ్, ఢిల్లీ స్కిల్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ యూనివర్సిటీ (డీఎస్ఈయూ) ఈ రోజు డీఎస్ఈయూ క్యాంపస్లో ప్రపంచ స్థాయి హెచ్వీఏసీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాయి. ఇవి విద్యార్థులు, సాంకేతిక నిపుణుల 'హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (హెచ్వీఏసీ) సాంకేతికతలలో పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి ఉద్దేశించినవి. జాన్సన్ కంట్రోల్స్-హిటాచీ ఎయిర్కండిషనింగ్ ఇండియా లిమిటెడ్, ఢిల్లీ స్కిల్ అండ్ ఆంత్రప్రెన్యూర్షిప్ యూనివర్సిటీ (డీఎస్ఈయూ) మధ్య 2024 అక్టోబరులోనే అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత విద్యార్థులు, సాంకేతిక నిపుణుల కోసం డీఎస్ఈయూ క్యాంపస్లో పూర్తి హెచ్వీఏసీ శిక్షణా పరికరాలతో హెచ్ వీఏసీ శిక్షణా కేంద్రాన్ని స్థాపించింది. ఈ సందర్భంగా భారత్, దక్షిణ ఆసియా ప్రాంతంలోని జాన్సన్ కంట్రోల్స్-హిటాచీ ఎయిర్ కండిషనింగ్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ సుధాకరన్ మాట్లాడుతూ, "డీఎస్ఈయూతో ఈ భాగస్వామ్యం హెచ్వీఏసీ పరిశ్రమ డిమాండ్లకు సిద్ధంగా ఉన్న అత్యంత నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించాలనే మా నిబద్ధతకు నిదర్శనం. విద్యార్థులు, సాంకేతిక నిపుణులను అత్యాధునిక పరిజ్ఞానం, ఆచరణాత్మక అనుభవంతో సన్నద్ధం చేయడం ద్వారా, భవిష్యత్తు సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్న టాలెంట్ పూల్ను నిర్మించడం ద్వారా ఢిల్లీ, భారతదేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అన్నారు.

## క్లిక్ 2 అచీవ్ పార్ అడ్వాంటేజ్‌ను

### ప్రారంభించిన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్




ముంబై: భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థ హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, క్లిక్ 2 అచీవ్ పార్ అడ్వాంటేజ్‌ను విడుదల చేసింది. ఈ పాల్గొనే ఉత్పత్తి ఒక వ్యక్తి యొక్క వివిధ జీవిత దశలకు సంబంధించిన మైలురాళ్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. ఇది పొదుపులను పెంచుతూ, ముందస్తు లిక్విడిటీ కోసం ఫ్లెక్సిబిలిటీని అందిస్తూ, భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడానికి సహాయపడుతుంది. ఈ ప్రణాళిక, స్వల్పకాలిక అవసరాలను తీర్చడంతో పాటు, దీర్ఘకాలిక ఆకాంక్షలకు మద్దతునిస్తుంది. ఉత్పత్తి ఆవిష్కరణ సందర్భంగా అనీష్ ఖన్నా, ప్రొడక్ట్స్ అండ్ సెగ్మెంట్స్ హెడ్, లైఫ్ మాట్లాడుతూ, "ప్రతి వ్యక్తి వయస్సు, జీవిత దశ, ప్రస్తుత ఆదాయం మరియు భవిష్యత్ ప్రణాళికలను బట్టి నిర్దిష్ట అవసరాలకు సరిపోయేలా జీవిత బీమా ఉత్పత్తులను రూపొందించాల్సిన అవసరం ఉందని లైఫ్ వద్ద మేము నమ్ముతున్నాము. ప్రతి వ్యక్తి తన ప్రియమైనవారికి ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్తు గురించి మరియు ఇల్లు కొనడం, తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ప్రతిష్టాత్మక సంస్థకు పంపడం వంటి లక్ష్యాలను సాధించాలని కలలు కంటారు. ఈ కలలకు ఫ్లెక్సిబిలిటీ, లిక్విడిటీ మరియు ఆర్థిక భద్రతను అందించే సాధనంతో దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం.

## ఒరగాడమ్ ఫెసిలిటీకి డిఐసివి శక్తి




డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్, డైమ్లర్ ట్రక్ ఏజీ పూర్తిగా స్వంతం చేసుకోబడిన సబ్సిడీ 100% పునరుత్పాదక శక్తిని వినియోగించడం ద్వారా సుస్థిరతలో గణనీయమైన విజయాన్ని తమ సుస్థిరత ప్రణాళిక కంటే ముందుగా ఆధునిక ఒరగడమ్ ఉత్పత్తి సదుపాయంలో సాధించింది. ఈ విజయం పర్యావరణ రక్షణకి డిఐసివి యొక్క నిబద్ధతను తెలియచేస్తోంది ఎందుకంటే కంపెనీ 2025 చివరిలో సాధించవలసిన అసలు లక్ష్యం కంటే ముందుగా స్కోప్ 2 ఉద్గారాలను కంపెనీ విజయవంతంగా సాధించింది. సత్యకమ్ ఆర్య, మేనేజింగ్ డైరెక్టర్ & సిఈఓ, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్, మాట్లాడుతూ, "సుస్థిరమైన తయారీలో నాయకునిగా డిఐసివిని నిలబెట్టడంలో మేము గణనీయమైన అడుగులు వేసాము మరియు మా ఒరగడమ్ సదుపాయంలో 100% పునరుత్పాదక శక్తి వినియోగాన్ని సాధించడానికి మేము ఎంతో గర్విస్తున్నాము. ఈ విజయం, మా లక్ష్యాని కంటే ముందుగా సాధించబడి, డీకార్బొనైజింగ్ కార్యకలాపాలకు మా నిబద్ధతను ప్రదర్శిస్తోంది 2018 నుండి, మేము పునరుత్పాదక శక్తిపై మా నమ్మకాన్ని పెంచడానికి మౌళిక సదుపాయాలు రూపొందించడం పైన మేము దృష్టి కేంద్రీకరించాము మరియు మేము ఇప్పుడు స్కోప్ 2 ఉద్గారాల కింద 100% పునరుత్పాదక శక్తి వినియోగానికి చేరుకున్నాము. సహాయపడే రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ విధానాలైన, హరిత విద్యుత్తు (గ్రీన్ పవర్) కొనుగోళ్లు వంటివి వివిధ శక్తి మూలాధారాల ద్వారా చట్టబద్ధమైన వ్యవస్థలలో లభిస్తున్నాయి మరియు ఈ విజయంలో ఇవి కీలకమైన బాధ్యత వహిస్తున్నాయియన్నారు.

## అశోక్ విర్మాణి కి ఎఫ్. పాల్ ఆండర్సన్ అవార్డు



న్యూఢిల్లీః అశోక్ విర్మాణి, షిర్న్యో సువిధ ఇంజినీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సలహాదారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిఫ్రిజిరేషన్ మరియు ఎయిర్ కండిషనింగ్ ఇంజనీర్స్) నుండి 2025 ఎఫ్. పాల్ ఆండర్సన్ అవార్డుతో సత్కరించబడింది. గ్లోబల్ పరిశ్రమకు అసాధారణమైన సహకారానికి సమాజం యొక్క అత్యున్నత గుర్తింపును సూచించే ఈ అవార్డు, యుఎస్ఏలోని ఓర్లాండోలో జరిగిన 2025 అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, వింటర్ కాన్ఫరెన్స్ సందర్భంగా అతనికి అందించబడింది. Mr. వీరమణి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న మొదటి భారతీయుడు, ఇది హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ మరియు రిఫ్రిజిరేష విభాగంలో ఇంధన సామర్థ్యం, ఇంజనీరింగ్ నైపుణ్యం మరియు స్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడంలో అతని అద్భుతమైన నాయకత్వాన్ని హైలైట్ చేస్తుంది. ఎఫ్ . పాల్ ఆండర్సన్ అవార్డు అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్ అండ్ వెంటిలేటింగ్ ఇంజనీర్స్ యొక్క 1927-28 ప్రెసిడెంట్ అయిన ఎఫ్. పాల్ ఆండర్సన్ పేరు పెట్టబడింది మరియు అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిశ్రమకు అత్యుత్తమ సేవలను అందించిన వ్యక్తుల కోసం ప్రత్యేకించబడింది. అవార్డును స్వీకరించిన సందర్భంగా, శ్రీ అశోక్ విర్మాణి మాట్లాడుతూ, "ఓర్లాండోలో జరిగిన వింటర్ కాన్ఫరెన్స్లో అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, నుండిఎఫ్ . పాల్ ఆండర్సన్ అవార్డును అందుకోవడం నాకు ఎంతో గౌరవంగా ఉంది. ఈ గౌరవనీయమైన గుర్తింపు కోసం నేను అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

## కొత్త "హాఫ్ టైమ్" ప్రచారాన్ని ప్రారంభించి కోకా-కోలా




న్యూఢిల్లీ - కోకాకోలా కొత్త గేమ్-ఛేంజింగ్ ప్రచారం "హాఫ్‌టైమ్" ను ప్రారంభిస్తోంది, ఇది జీవితంలోని చిన్న పాజ్లను గమనించేందుకు, రీసెట్ అయ్యేందుకు మరియు కొత్త ఉత్సాహంతో తిరిగి ప్రారంభించేందుకు అభిమానులను ప్రేరేపిస్తుంది. క్రీడలలో హాఫ్ టైమ్ ఇచ్చే ఎనర్జీ, వ్యూహం మరియు పునరుద్ధరణ భావనల ఆధారంగా రూపొందించబడిన ఈ ప్రచారం, ఒక సాధారణ పాజ్ను అర్ధవంతమైన అనుభవంగా మారుస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రారంభించిన, హాఫ్‌టైమ్ ప్రచారం స్టోరీ టెల్లింగ్, బ్రాండ్ సినిమాలు మరియు డిజిటల్ అనుభవాల వినూత్న సమ్మేళనంతో, ఒక సాధారణ విరామం కొత్త దృక్పథాన్ని ఎలా తెస్తుందో చూపిస్తుంది, మరియు ఇందులో భారతదేశం ముందంజలో ఉంది, ఇక్కడ మొదటి చిత్రం కోకాకోలా యొక్క సిప్ ఆ క్షణాలను ప్రత్యేకమైనవిగా ఎలా మారుస్తుందో హైలైట్ చేస్తుంది. త్వరిత రీఛార్జ్ కోసం మ్యాచ్ మధ్యలో తక్షణ రీఛార్జ్ కోసం విరామం తీసుకునే ఆటగాళ్లనుంచి, జీవితంలో ముందుకు సాగడానికి హాఫ్ టైమ్ అవసరమనే సందేశాన్ని ఈ ప్రచారం మనకు గుర్తు చేస్తుంది.

VML ఢిల్లీ ద్వారా రూపొందించబడిన ప్రేరణ గీతానికి, అవార్డు గ్రహీత దిబాకర్ బెనర్జీ దర్శకత్వం వహించగా, స్నేహా ఖాన్వాల్కర్ సంగీతం, ఖుల్లార్ జి సాహిత్యం అందించడంతో ఈ అనుభవం మరింత చిరస్మరణీయంగా ఉంటుంది. ఈ గీతం రోజువారీ క్షణాలను నిజమైన మరియు సాపేక్షమైన అనుభూతిని కలిగించే విధంగా సంగ్రహిస్తుంది, హాఫ్ టైమ్ ను జీవితంలో సహజ భాగంగా చేస్తుంది.

శ్రీమతి బబితా బరువా, సీఈఓ, విఎంఎల్ ఇండియా, ఇలా వివరించారు, "కోకాకోలా ఎల్లప్పుడూ సంస్కృతిని నిర్వచించే ప్రచారాలను రూపొందించింది, మరియు హాఫ్టైమ్ ప్రచారంతో మేము అదే సాధించామని నమ్ముతున్నాము. దాని ప్రధాన అంతర్దృష్టి విశ్వవ్యాప్తమైనది, మరియు ఈ ప్రచారం భారతదేశం నుండి ప్రారంభమవుతుందనే విషయం మాకు ఎంతో గర్వంగా ఉంది." అన్నారు.

దిబాకర్ బెనర్జీ మాట్లాడుతూ, "హాఫ్ టైమ్ కాన్సెప్ట్ ను ప్రభావవంతంగా చేసే అంశం మన దేశపు విభిన్న జీవనశైలిలో దాని ప్రేరణను కనుగొనడమే. మనం తరచుగా ఒకే సమయంలో అనేక పనులు చేస్తూ ఉంటాం. ఉదాహరణగా, ఒక వీధి ఉత్సవంలో నిర్వాహకుడు ఏర్పాట్లను సమర్ధవంతంగా పర్యవేక్షించడమే కాకుండా, వేడుకలో ఆనందంగా పాల్గొనడానికీ సమయం కేటాయిస్తాడు. ఈ ద్వంద్వ పాత్రల మధ్య సమతుల్యతే హాఫ్టైమ్ భావనకు ప్రేరణ," అని అన్నారు.

## 43-అంగుళాల క్యూఎల్ ఈడిటీవీలను

### విడుదల చేసిన థామ్సన్




హైదరాబాద్, ఫిబ్రవరి 22, 2025: ప్రఖ్యాత ఫ్రెంచ్ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన థామ్సన్, భారత మార్కెట్ కోసం తమ తాజా ఆవిష్కరణ, టెలివిజన్ కోసం జియో అభివృద్ధి చేసిన భారత దేశపు స్వంత ఆపరేటింగ్ సిస్టమ్ అయిన జియోటెలీ ఓఎస్ తో నడిచే మొదటి 43-అంగుళాల క్యూఎల్ ఈడి టీవీ ను విడుదల చేసినట్లు వెల్లడించింది. రూ. 18,999 ఆకర్షణీయమైన ధరతో ఫ్లిప్కార్ట్ లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంది.జియోటెలీ ఓఎస్- ఆధారిత టీవీలను విడుదల చేసేందుకు జియోతో వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్న మొదటి బ్రాండ్ థామ్సన్.

భారతీయ టివి ప్రేక్షకుల కోసం రూపొందించబడిన జియోటెలీ ఓఎస్, స్మార్ట్ టీవీ అనుభవాన్ని పునర్నిర్వచించింది. "థామ్సన్లో, సాంకేతికత వినూత్నంగా ఉండటమే కాకుండా స్థానిక వినియోగదారుల అవసరాలకు కూడా సంబంధించినదిగా ఉండాలని మేము విశ్వసిస్తున్నాము" అని భారతదేశంలో థామ్సన్ యొక్క ప్రత్యేక బ్రాండ్ లైసెన్సారు, ఎపిపిఎల్ సీఈఓ అవనీత్ సింగ్ మార్వా అన్నారు.

"జియోటెలీ ఓఎస్ ఆధారితమైన 43-అంగుళాల క్యూఎల్ఈడి టీవీ విడుదల భారతీయ గృహాలకు ప్రీమియం వీక్షణ అనుభవాలను అందించడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది, అదే సమయంలో వినియోగదారు ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వదేశీ సాంకేతికత యొక్క బలం మరియు సామర్థ్యాన్ని కూడా హైలైట్ చేస్తుంది" అని అన్నారు.

ఈ భాగస్వామ్యం గురించి జియో హోమ్ డిజిటల్ సర్వీసెస్ అధ్యక్షుడు అనిల్ జయరాజ్ మాట్లాడుతూ, " థామ్సన్ మరియు జియోటెలీ ఓఎస్ తో భాగస్వామ్యంతో, మేము ఒక అద్భుతమైన వినోద అనుభవాన్ని అందించడానికి కృషి చేస్తున్నాము .

ఈ భాగస్వామ్యం వినోద పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది" అని అన్నారు

## అత్యంత వేగవంతమైన డెలివరీ అమేజాన్ ప్రైమ్



అమేజాన్ ఇండియా 2024లో ప్రైమ్ సభ్యుల కోసం అత్యంత వేగంగా డెలివరీలు చేసింది మరియు అదే రోజు లేదా మరుసటి రోజు 41 కోట్లకు పైగా వస్తువులను అందచేసింది, కస్టమర్లు తమకు కావలసినప్పుడు తమకు అవసరమైనది పొందారు.

కస్టమర్లు కేవలం టైమ్ ను మాత్రమే ఆదా చేయడం లేదు, ప్రైమ్ సభ్యులు అత్యంత వేగంగా, ఉచితంగా గత ఏడాది సగటున 3300 కూడా ఆదా చేసారు-వార్షిక ప్రైమ్ సభ్యత్వం ఖర్చు కంటే రెండు రెట్లు ఎక్కువ. అంతర్జాతీయంగా, అమేజాన్ ప్రైమ్ 9 బిలియన్ యూనిట్లను అదే రోజు లేదా మరుసటి రోజు అందచేసింది మరియు ప్రపంచవ్యాప్తంగా సభ్యులు సుమారు $95 బిలియన్ లను వేగవంతమైన, ఉచిత డెలివరీలో ఆదా చేసారు


అతి పెద్ద ఎంపికతో వేగం కస్టమర్లకు ప్రధానమైనదని అర్థం చేసుకుని, అమేజాన్ నిరంతరంగా డెలివరీ సామర్థ్యాలు మరియు లాజిస్టిక్స్ లో పెట్టుబడి పెట్టింది.

అత్యంత వేగాలకి అతి పెద్ద ఎంపిక చేయబడిన వస్తువులను అందచేయడానికి, అమేజాన్ ప్రైమ్ అదే రోజు/మరుసటి రోజు డెలివరీ ద్వారా 2024లో 11% కి పైగా పిన్ కోడ్స్ సంఖ్యను పెంచి సేవలు అందచేసింది, ప్రైమ్ ప్రయోజనాలు పొందడానికి భారతదేశపు పట్టణాలు మరియు నగరాలలో ఎక్కువమంది కస్టమర్లకు డెలివరీలు అందచేస్తోంది.

"మేము చేసే ప్రతి పనిలో మా కస్టమర్లు కీలకంగా ఉంటారు మరియు అత్యంత వేగవంతమైన డెలివరీ వేగాలతో అమేజాన్లో వారి షాపింగ్ కు మేము విలువ చేర్చడమే కాకుండా వారు ఆదా చేయడానికి కూడా మేము సహాయపడ్డామని తెలుసుకోవడం ఎంతో వినయంగా ఉంది" అని అక్షయ్ సాహి, డైరెక్టర్ & అమేజాన్ ప్రైమ్ హెడ్, స్పీడ్ & ఫుల్ ఫిల్మెంట్ ఎక్స్ పీరియెన్స్, ఇండియా అన్నారు.

"ప్రైమ్ అనుభవాన్ని మేము నిరంతరంగా మెరుగుపరచడానికి మరియు తమకు కావలసినది మరియు అవసరమైనప్పుడు పొందడంతో పాటు షాపింగ్, వినోదం మరియు ఇంకా ఎన్నో వాటిలో వారు ప్రయోజనాలను ఆనందించడంలో సభ్యులను నిర్థారించడానికి కట్టుబడ్డాము." అని అన్నారు.

## ఎవాల్వ్ 9వ ఎడిషన్ నిర్వహించిన యాక్సిస్ బ్యాంక్




హైదరాబాద్: భారత్ లో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి సంస్థల (ఎంఎస్ఎంఈ) కోసం హైదరాబాద్లో తమ ఫ్లాగ్షిప్ నాలెడ్జ్ షేరింగ్ సెమినార్ ఎవాల్వ్ 9వ ఎడిషన్ ను నిర్వహించింది. 'ఫ్యూచర్ ప్రూఫింగ్ ఎంఎస్ఎంఈస్ ఫర్ ది న్యూ-ఏజ్ బిజినెస్' అనే థీమ్తో నిర్వహించిన ఈ సెమినార్ లో మారిపోతున్న వ్యాపార పరిస్థితుల్లో కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడం, డిజిటల్ పరివర్తన, నిర్వహణపరంగా ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనగలిగే సామర్థ్యాలను సాధించడం వంటి అంశాల ఆవశ్యకత గురించి వివరించబడింది. ఇందులో చిన్న, మధ్య తరహా సంస్థలకు చెందిన 100 మంది పైగా ఎంట్రప్రెన్యూర్లు పాల్గొన్నారు. యాక్సిస్ బ్యాంక్ కమర్షియల్ బ్యాంకింగ్ గ్రూప్ హెడ్ విజయ్ శెట్టి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు రీజనల్ బ్రాంచ్ బ్యాంకింగ్ హెడ్ (సౌత్) నూతి చక్రవర్తి, సీనియర్ వైస్ ప్రెసిటెండ్ (ట్రెజరీ) సైబల్ సేన్ గుప్తా ఈ సెమినార్లో ప్రసంగించారు. ప్యానెల్ డిస్కషన్కి యాక్సిస్ బ్యాంక్ కమర్షియల్ బ్యాంకింగ్ గ్రూప్, స్మాల్ బిజినెస్ బ్యాంకింగ్ (ఎస్బీబీ) డైరెక్టర్ & బిజినెస్ హెడ్ సౌరభ్ వధేరా ఆధ్వర్యం వహించారు. సువర్ణ దుర్గా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, బొటానిక్ హెల్త్కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ & మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ సోని, పారడైమ్ గ్రూప్ & క్యాంటెలా ఫౌండర్ & గ్రూప్ సీఈవో శ్రీధర్ గాధి) తదితర ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. ఎంఎస్ఎంఈ పరిశ్రమపై తమ అభిప్రాయాలు తెలియజేశారు.

# 32మంది ఆప్ ఎమ్మెల్యేలు నాతో టచ్‌లో

చండీగఢ్: కాంగ్రెస్ ఆప్ ( నేతల మధ్య పరస్పర ఆరోపణలు పంజాబ్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ కి చెందిన 32మంది ఎమ్మెల్యేలు, మంత్రులు తనతో టచ్ లో ఉన్నట్లు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ సింగ్ బజ్వా సంచలన వ్యాఖ్యలు చేశారు. మరికొందరు ఆప్ ఎమ్మెల్యేలు భాజపాతో కూడా టచ్ లో ఉండే అవకాశం ఉందని ఆరోపించారు.
"ఇదే విషయం మళ్లీ చెబుతున్నా.. నాతో 32మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు. ఎమ్మెల్యేలు మాత్రమే కాదు.. వీరిలో కొందరు మంత్రులూ ఉన్నారు. పంజాబ్ ఆప్ చీఫ్ అమన్ అరోడాకు కూడా ఈ విషయం తెలుసు. ఆప్ ఎమ్మెల్యేలందరికీ ఇదే చివరి ఛాన్స్ అని అర్థమైంది. అందుకే టికెట్ల కోసం వారు కొత్త పార్టీల వైపు చూస్తున్నారు. సీఎం భగవంత్ మాన్ సైతం భాజపాతో టచ్ లో ఉన్నారు. కేజ్రీవాల్ ఆయన్ను తొలగిస్తే భాజపాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. నా 45 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఏనాడూ తప్పుడు ప్రకటన చేయలేదు. ఆప్ సర్కార్ ను పడగొట్టే ఉద్దేశం కాంగ్రెస్ కు లేదని గతంలోనే చెప్పాం. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఆలోచన మాకు లేదు. ఆ పని భాజపానే చేస్తుంది" అని బజ్వా వ్యాఖ్యానించారు.
బజ్వా చేసిన వ్యాఖ్యలపై ఆప్ పంజాబ్ రాష్ట్ర చీఫ్, మంత్రి అమన్ అరోడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతాప్ సింగ్ బజ్వానే భాజపాలో చేరతారంటూ తిప్పికొట్టారు. 'కాంగ్రెస్ నేత బజ్వా భాజపాలో చేరడం దాదాపు ఖాయమైంది. భాజపాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్నారు.
కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఏం చేశారో, ఏ భాజపా సీనియర్ నేతలను కలిశారో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బజ్వాను అడగాలి" అని కోరారు.



# మాటల్లో కాదు చేతల్లో చూపిస్తాం

- ప్రపంచానికి భారత్ గురించి తెలుసు
- ఆర్థికరంగంలో వేగవంత మైన అభివృద్ధి
- ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బంది పడకూడదనే సదస్సుకు ఆలస్యం
- "10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయమిది
- అర్థం చేసుకోవాలంటూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో ప్రధాని మోడీ

భోపాల్: భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.
"10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను" అని మోదీ మాట్లాడారు.
భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి" అని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.
అలాగే పీఎం కిసాన్ 19వ విడత నిధుల్ని సోమవారం(ఫిబ్రవరి 24న) ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. బిహార్లోని భాగల్పుర్లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ 'పీఎం కిసాన్' నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
"నేను పేదలు, అన్నదాతలు, యువత, మహిళలను ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా నెలబెట్టాను. ఎన్డీఏ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. మా ప్రభుత్వం వల్లనే రైతులకు సబ్సిడీ ధరలకు యూరియా లభిస్తోంది. అంతేకాదు మా ప్రభుత్వ ప్రయత్నాల వల్లనే దేశంలో పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. త్వరలోనే మఖానా (ఫాక్స్ నట్) బోర్డ్ ను ఏర్పాటు చేస్తాం. ఇది బిహార్ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది." అని - ప్రధాని మోదీ అన్నారు.
'కేంద్ర ప్రభుత్వం రూ.1,100 కోట్లతో బిహార్లో 4 కొత్త వంతెనలను నిర్మిస్తుంది. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు రాష్ట్రాన్ని నాశనం చేశాయి. కానీ బిహార్ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

**రైతులకు వెన్నుదన్నుగా**

రైతులకు ఏటా ఒక్కో విడత రూ.2,000 చొప్పున మూడువిడతల్లో రూ.6,000 సాయం అందించే 'పీఎం కిసాన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటి వరకు 11 కోట్ల మంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46 లక్షల కోట్లు అందజేసింది.








# తొలిరోజే దద్దరిల్లిన ఢిల్లీ అసెంబ్లీ

- సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేడ్కర్, భగత్ సింగ్ల ఫొటోలు తొలగింపుపై ఆప్ ఆగ్రహం
- అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆతిశీ సహా ఆప్ ఎమ్మెల్యేల నిరసనలు



న్యూఢిల్లీ: దేశరాజధానిలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక నేడు (సోమవారం) తొలిసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. కాగా ప్రతిపక్ష ఆమ్‌ఆద్మీ పార్టీ (నేతలు మొదటి రోజే సభలో భారీ ఎత్తున నిరసనలు చేపట్టారు. సీఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేడ్కర్, భగత్ సింగ్ల ఫొటోలు తొలగించారని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆతిశీ (Atishi) ఆరోపించారు. భాజపా దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని ఆమె అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్ల ఫొటోలు ఏర్పాటు చేశారని అన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం ఆఫీస్ నుంచి వారి ఫొటోలను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..నిరసన చేపట్టారు.
అసెంబ్లీ సమావేశానికి ముందు ఆప్ నేతలు అసెంబ్లీ వెలువల ఆందోళనకు దిగారు. భాజపా ప్రభుత్వం తమ మొదటి క్యాబినెట్ సమావేశంలోపు ప్రతి మహిళ ఖాతాలో రూ.2,500 వేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఆప్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. మార్చి 8 నాటికి దిల్లీలోని ప్రతి మహిళ ఖాతాలో మహిళా సమ్మాన్ యోజన మొదటి విడత డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. గత రెండ్రోజులుగా సీఎంను కలవడానికి తమకు సమయం కూడా ఇవ్వట్లేదని అన్నారు.
ప్రతిపక్షాలు చేపడుతున్న నిరసనలపై తాజాగా దిల్లీ అసెంబ్లీ స్పీకర్గా ఎన్నికైన భాజపా ఎమ్మెల్యే విజేందర్ గుప్తా (Vijender Gupta) ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలకు సభ సజావుగా నడవడం ఇష్టం లేదని, సభకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో వారు ఇక్కడికి వచ్చారని వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలను రాజకీయం చేయొద్దని ఆప్ నేతలను వారించారు. ఈ గందరగోళం మధ్య సభా కార్యక్రమాలు 15 నిమిషాల పాటు వాయిదా పడ్డాయి.

# ఒబేసిటీపై కేంద్రం పోరాటం..

- 10 మందిని నామినేట్ చేసిన ప్రధాని మోదీ!
- ఒక్కొక్కరు మరో 10 మందిని నామినేట్ చేస్తారు
- ఇది దేశ వ్యాప్తి ఉద్యమంగా నిలవాలని ప్రధాని ఆకాంక్ష
- అధిక బరువు, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడం లక్ష్యం

న్యూఢిల్లీ: ఒబేసిటీ(ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్‌ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. అయితే.. ఆదివారం తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఒబేసిటీ, వంట్లలో నూనె వాడకం తగ్గించడం గురించి మాట్లాడిన మోదీ.. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు.
అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. "నిన్నటి మన్కీ బాత్లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరాటాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను" ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.
అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా(దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మను భాకర్, వెయిట్ లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్ లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలెకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు.
ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది.
ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది.
అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్కీ బాత్లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో.




# అమెరికా ఇచ్చింది 100 బిలియన్ డాలర్లే

- 500 బిలియన్ డాలర్లు ఇచ్చినట్టు ప్రచారం
- కీవ్‌లో ట్రంప్‌కు కౌంటర్ ఇచ్చిన జెలెన్‌స్కీ



గాజా : రష్యాపై యుద్ధం చేసేందుకు తమకు అమెరికా అందించిన సాయం 100 బిలియన్ డాలర్లే అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ వెల్లడించారు. ఇటీవల ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ యుద్ధంలో ఆయుధాల కోసం ఇప్పటి వరకు 320 బిలియన్ డాలర్లు ఖర్చు కాగా.. ఇందులో 120 బిలియన్ల డాలర్లను ప్రజల నుంచి సేకరించామని.. మరో 200 బిలియన్ డాలర్లను ఐరోపా సమాఖ్య, అమెరికా అందించాయని జెలెన్‌స్కీ కీవ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.
"మొత్తంగా అమెరికా నుంచి 67 బిలియన్ డాలర్లు విలువైన ఆయుధాలు.. 31.5 బిలియన్ డాలర్ల బడ్జెట్ సపోర్ట్ మాత్రమే అందాయి. ఎవరైనా సరే దానిని 500 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టి అంతమొత్తం ఖనిజ సంపద ఇవ్వమని అడగకూడదు" అని పేర్కొన్నారని కీవ్ ఇండిపెండెంట్ పత్రిక పేర్కొంది.
ఉక్రెయిన్ కు యుద్ధంలో మద్దతు కొనసాగాలంటే బదులుగా 500 బిలియన్ డాలర్లు విలువైన ఖనిజాలను తమకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ డీల్కు కీవ్ కూడా సానుకూలంగా ఉందని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. చాలా సందర్భాల్లో అమెరికా అధ్యక్షుడు కీవ్ కు అందించిన సాయాన్ని రకరకాలుగా చేప్పారు. ఓ సందర్భంగా ఏకంగా 350 బిలియన్ డాలర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.
నేటితో ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. మరోవైపు దీనికి ఒక రోజు ముందు రష్యా ఏకంగా 267 డ్రోన్లతో కీవ్ పై దాడులు నిర్వహించింది. ఈ స్థాయిలో వీటిని వాడటం ఇదే తొలిసారి. 2022 ఫిబ్రవరి 24న 'ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్' పేరుతో రష్యా యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్ బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తమ లక్ష్యాలుగా పుతిన్ ప్రకటించారు.
మొదట్లో మాస్కో సేనలు దూకుడు కనబర్చినా.. అనంతరం పాశ్చాత్య దేశాల ఆయుధ సాయంతో కీవ్ సైతం దీటుగా స్పందించింది. మూడేళ్లలో ఇరువైపులా లక్షలాదిమంది సైనికులు మరణించారు/గాయపడ్డారు. కోట్ల డాలర్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది.

# కాంగ్రెస్ వీడుతున్న శశి థరూర్ ?

- కొన్నాళ్లుగా థరూర్‌ను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టిన అధిష్టానం
- ఈ విషయంపై ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తీవ్ర అసహనం
- దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కలకలం సృష్టించిన వ్యాఖ్యలు
- దీంతో కాంగ్రెస్‌ని వీడి కమలం చెంత చేరుతారని పుకార్లు పయనమెటు?

తిరువనంతపురం: రాజకీయాల్లో కొందరు తమ వ్యవహారశైలితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటారు. ప్రత్యర్థులపై తీవ్ర పదజాలంతో విమర్శలు చేస్తూ కొందరు గుర్తింపు తెచ్చుకుంటే.. ప్రత్యర్థులైనప్పటికీ వారు చేసిన పనులు నచ్చి మెచ్చుకుంటూ మరికొందరు వార్తల్లో నిలుస్తుంటారు. రెండో కోవలోకి చెందినవారిలో కాంగ్రెస్ నేత శశి థరూర్ ముందు వరుసలో నిలుస్తారు. రాజకీయాల్లో సాధారణంగా ఏ పార్టీ నేత కూడా ప్రత్యర్థులను ప్రసంసించేందుకు ఇష్టపడరు. ప్రత్యర్థులు ఎంత మంచి చేసినా సరే.. అందులో లోపాలు వెతికి విమర్శించేందుకే చూస్తుంటారు.
ఒకవేళ విమర్శించేందుకు ఏదీ దొరక్కపోతే మౌనాన్ని ఆశ్రయిస్తారు తప్ప ప్రత్యర్థులను మెచ్చుకోడానికి మనసు రాదు. అలా మెచ్చుకుంటే తమ సొంత పార్టీకి నష్టం వాటిల్లుతుందని భావిస్తారు.
అయితే శశి థరూర్ ఇందుకు భిన్నం. ఆయన అంశాన్ని బట్టి ఆయన స్పందించే తీరు మారుతుంటుంది. ప్రత్యర్థి రాజకీయ పార్టీ తీసుకున్న నిర్ణయం లేదా అనుసరిస్తున్న విధానం బావుంది అనుకుంటే మొహమాటం లేకుండా తన అభిప్రాయాన్ని చెబుతారు. ఒకవేళ బాగోలేదు అనుకుంటే అదే విషయాన్ని పదునైన విమర్శలతో వెలిబుచ్చుతుంటారు. ఈ వైఖరి కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి మింగుడు పడడం లేదు. అందుకే కొన్నాళ్లుగా ఆయన సేవలను పార్టీ వినియోగించుకోకుండా దూరం పెట్టింది.

**నా సేవలు వాడుకుంటారా లేదా.. నా పనులు నాకున్నాయి!**

యునైటెడ్ కింగ్‌డమ్ రాజధాని 'లండన్'లో పుట్టి, భారత ఆర్థిక రాజధాని 'ముంబై'లో పెరిగిన శశి థరూర్ పేరొందిన విద్యావేత్త. కేవలం 22 ఏళ్ల పిన్న ప్రాయంలో "అంతర్జాతీయ సంబంధాలు, వ్యవహారాలు" అనే అంశంపై థరూర్ డాక్టరేట్ అందుకున్నారు. ఐక్యరాజ్య సమితి (United Nations)లో తన కెరీర్ ప్రారంభించిన థరూర్.. 2001 నాటికి అండర్ సెక్రటరీ జనరల్ ర్యాంకుకు ఎదిగారు.
2006లో తన కెరీర్కు రిటైర్మెంట్ ప్రకటించిన థరూర్, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి 2009లో తొలిసారిగా తిరువనంతపురం (కేరళ) నియోజకవర్గం నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన ఆయన.. ఆ తర్వాత వరుసగా 2014, 2019, 2024లోనూ గెలుపొందుతూ వచ్చారు.
పరాజయం అన్నదే లేకుండా వరుసగా గెలుస్తూ వచ్చిన ఆయన ప్రస్తుతం ఎంపీగానే కాదు, విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఛైర్మన్ గా కూడా ఉన్నారు. అయితే కొన్నాళ్లుగా కాంగ్రెస్ థరూర్ను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టింది. దీనిపై ఆయన అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఓ పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కలకలం సృష్టించాయి. ది ఇండియన్ ఎక్స్ప్రెస్ గ్రూపునకు చెందిన మలయాళ పోర్టర్ 'వర్తమానం'కు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.
"పార్టీ నన్ను కోరుకుంటే నేను పార్టీకి అండగా ఉంటాను. లేకపోతే, నాకు నా సొంత పనులు ఉన్నాయి. నాకు వేరే ప్రత్యామ్నాయాలు లేవని అనుకోవద్దు. నా ఆప్షన్స్ నాకున్నాయి. నా పుస్తకాలు, ప్రసంగాలు, చర్చల కోసం ప్రపంచం నలుమూలల నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. తాను వ్యక్తపరిచిన విధానం వల్ల కాంగ్రెస్ను వ్యతిరేకించే వారి ఓట్లు సైతం తనకు లభించాయని ఆయన అన్నారు. "నేను అమెరికాలో బాగానే ఉన్నాను. డబ్బు కూడా బాగా సంపాదిస్తున్నాను. కానీ నేను ఈ దేశానికి సేవ చేయడానికి తిరిగి వచ్చాను" అంటూ ఆయన రాజకీయ ప్రవేశం గురించి గుర్తుచేశారు.

**ఇంతకీ థరూర్ ఏమన్నారంటే?**

జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టులు మిత్రులే అయినప్పటికీ.. కేరళలో మాత్రం రాజకీయ ప్రత్యర్థులు అన్న విషయం అందరికీ తెలిసిందే. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో 1980ల నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థిగా కొనసాగుతూ అనేక పర్యాయాలు గెలుపొంది అధికారాన్ని చేపట్టింది. అలా 2016లో గెలిచిన ఎల్డీఎఫ్, 2021 ఎన్నికల్లోనూ మరోసారి గెలిచి అధికారాన్ని కొనసాగిస్తూ వస్తోంది. అలాంటి ప్రత్యర్థిపై శశి థరూర్ ఈ మధ్య ప్రశంసల జల్లు కురిపించారు.
కేరళలో LDF ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు బావున్నాయని థరూర్ మెచ్చుకోవడం వివాదం చెలరేగింది. వామపక్షాలు ఆయన వ్యాఖ్యలను స్వాగతించాయి, కానీ ఆయన సొంత శిబిరం నుంచి మాత్రం నిరసన ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ మిత్రపక్షానికి చెందిన ఓ పత్రిక తన సంపాదకీయంలో థరూర్ వ్యవహారశైలి పార్టీని బలహీనపరిచే చర్యగా.. పార్టీకి ఆత్మహత్యాయత్నంగా అభివర్ణించింది.
ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ను భారత ప్రధాని నరేంద్ర మోడీ కలవడంపై కూడా శశి థరూర్ ప్రశంసిస్తూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దీనిపై కూడా ఆయన కాంగ్రెస్ నేతల నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. థరూర్ తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ..
"గత వారం తాను స్టార్టప్ రంగంలో రాష్ట్ర పురోగతిని హైలైట్ చేశాను. అలాగే భారతదేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్-మోదీ భేటీ గురించి నా అభిప్రాయం వ్యక్తం చేశాను. అనునిత్యం పార్టీ ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని మాట్లాడమంటే కష్టం" అంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిపై తన భావాలను వ్యక్తీకరించే హక్కును ప్రజలు సమర్థించారని ఆయన పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో అన్నారు.

**ఈ ఓటు బ్యాంకుతో అధికారం కష్టం**

ప్రత్యర్థి పార్టీల పనితీరుపై ప్రశంసల జల్లు కురిపించడంతో పాటు సొంత పార్టీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పునరుజ్జీవం దిశగా ఫలితాలు వచ్చాయని, కానీ ఆ తర్వాత జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో అది ప్రతిబింబించలేదని థరూర్ అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం లేకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో కాంగ్రెస్ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలను విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. లేదంటే వరుసగా మూడవసారి ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వస్తుందని హితవు పలికారు.
జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి 19% ఓటర్ల మద్దతు మాత్రమే ఉందని, ఈ ఓటు బ్యాంకుతో దేశంలో అధికారంలోకి రావడం సాధ్యం కాదని థరూర్ ఘాటు విమర్శలు చేశారు.
దీనికి అదనంగా మరో 26-27 శాతం ఓట్లు సాధించినప్పుడే అధికారం సాధ్యమని సూత్రీకరించారు. గత దశాబ్దకాలగా కాంగ్రెస్ పార్టీకి దూరమైన వర్గాల మద్దతు కూడగట్టుకోవడం చాలా అవసరమని తెలిపారు. మొత్తమ్మీద శశి థరూర్ వ్యాఖ్యలు రాజకీయ, మీడియా వర్గాల్లో విపరీతార్థాలకు కారణమయ్యాయి. ఆయన పార్టీని వీడాలని కోరుకుంటున్నారని, అందుకే ఓ స్వీట్ వార్నింగ్ ఇచ్చారని చర్చ జరుగుతోంది.



# అద్భుతమైన అనుభూతి..

- మహాకుంభ్ పుణ్యస్నానంపై ఏక్నాథ్ షిండే



ప్రయాగ్‌రాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక మేళాగా ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభ మేళాలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే (Eknath Shinde) కుటుంబ సమేతంగా సోమవారం నాడు పాల్గొన్నారు. త్రివేణి సంగమం లో పవిత్రస్నానం ఆచరించారు. మహాకుంభ్ పర్యటన అద్భుతమైన అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి యోగి సారథ్యంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను ప్రశంసించారు. "ఇదొక అద్భుతమైన అనుభూతి. ఈనేల విశ్వాసాలు, సామరస్యానికి మారుపేరు. ఈరోజు త్రివేణిసంగమంలో మేమంతా పవిత్ర స్నానాలు చేశాం. 144 ఏళ్ల తర్వాత జరుగుతున్న అసలు సిసలైన మహాకుంభ్ ఇది. ఇక్కడ ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ముఖ్య మంత్రితో సహా యూపీ ప్రభుత్వం మొత్తం ఎంతో ఇన్వాల్మెంట్తో పనిచే స్తోంది. మోదీ విజన్కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అని షిండే అన్నారు. కాగా, దేశంలో సనాతన ధర్మం పాటించే 110 కోట్ల మందిలో సగం మందికి పైగా (55) ఇప్పటి వరకూ త్రివేణి సంగమ స్నానాలు చేశా రని యూపీ ప్రభుత్వం ప్రకటించటింది. జనవరి 13న ప్రారంభమైన కుంభ మేళా ఈనెల 26న మహా శివరాత్రి వరకూ కొనసాగనుంది. 26న జరిగే చివరి అమృత్ స్నానాల నాటికి ఈ సంఖ్య 65 కోట్లు దాటుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.




## వినియోగదారుల ప్రాధాన్యత బట్టి వరి రకాల ఎంపిక

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వరి సాగు ప్రాంతాల వారీగా వినియోగ దారులు ఎంపిక చేసుకునే వరి రకాలు ,మెరుగైన మార్కెట్ ధర పొందే రకాల వివరాలను సీజన్ కు ముందు నుండే వివరాలను రైతులకు తెలియ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చె న్నాయుడు తెలిపారు. ఆ శాఖ అధికారులతో సోమవారం మంత్రి పలు అంశాలపై చర్చించారు. ఈ పంట ను ఆధారము చేసుకుని ఖరీఫ్ మరియు రబీ సీజన్ లలో సాధారణముగా సాగుచేస్తున్న వరి రకాలు , వాటి గిట్టు బాటు ధరలు – వినియోగ దారులు మక్కువ చూపే రకాల సాగు ద్వారా రైతులు పొందే లబ్ధి గురుంచి మరింత ప్రచారం చేయాలని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు ను మంత్రి కోరారు. ముఖ్యమంత్రి వారి అభిలాష మేరకు సంవత్సరములో 3 పంటలు సాగు చేసేలా ఇరిగేషన్ అధికారులు నీటి విడుదల ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. మిల్లర్లు ,బియ్యం ఎగుమతి దారులు ముందు నుంచి అప్రమత్తంగా వుంటూ ,వినియోగదారుల ఎంపిక చేసుకుంటున్న రకాల గురించి వ్యవసాయ శాఖ తో సమన్వయంతో వ్యవహరిస్తూ సమాచారం తెలువుతూ వుండాలన్నారు. నీటిని జూన్ మొదటి వారంలోనే విడుదల చేయాలని ఇరిగేషన్ మంత్రి కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు ఆంధ్రప్రదేశ్ వారు మాట్లాడుతూ, ఈ పంటలో నమోదైన ఖరీఫ్ మరియు రబీ సీజన్లో సాగు చేస్తున్న వరి రకాలు గురుంచి తెలిపారు .పరిశోధన సంచాలకులు డాక్టర్ పి సత్యనారాయణ ,ప్రాంతాల వారీగా వరి సాగు వివరాలను తెలిపారు. పౌరసరఫరాల ఎండీ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసిన రకాలు ,వాటి పరిమాణం తెలిపారు. మంత్రి చివరగా మాట్లాడుతూ ,రైతులు ఎక్కువగా వరి ఆహార వినియోగదారుల ఆకాంక్ష మేరకు, వరి సాగు చేబడ తారని, తదనుగుణముగా అటువంటి రకాల సాగు రకాల ఉత్పత్తి ,సరఫరా ,మేలైన యాజమాన్య పద్ధతులు,కొనుగోలు ,మార్కెటింగ్ ,తదితర అంశాలపై ముందస్తుగానే సంబంధిత వ్యవసాయ ,పరిశోధన ,మార్క్ ఫెడ్ , పౌర సరఫరాల శాఖ అవగాహన కలిగి వుండి,సమన్వయం చేసుకుంటూ, మరింత ప్రచారం జరిపి ,రైతులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ ఉప సంచాలకులు బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

● గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన వలన రూ. 1.35 లక్షల కోట్ల అప్పులు మిగిలాయి
● ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిర్ణయాత్మక చర్యలు ● గత ప్రభుత్వపు రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం
● పోలవరం, అమరావతి ప్రాజెక్టులను పట్టాలెక్కించాం ● ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ కు పూర్వ వైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ తెలిపారు. 2025–26 బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ శాసనసభ ఉమ్మడి సమావేశంలో ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, భారత ప్రధాని నరేంద్ర మోడీల నాయకత్వం పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుచూ ఏపీ ప్రజలు శాసనసభ ఎన్నికలలో కూటమికి పూర్తి మద్దతు పలికారని, ఈ ప్రభుత్వానికి లభించిన అఖండ, చారిత్రాత్మక మెజారిటీ ప్రజా సంకల్పానికి నిదర్శనం మాత్రమే కాదని, గత ప్రభుత్వ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా బలమైన ప్రకటన కూడా అని ఆయన వివరించారు. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగం వల్ల రాష్ట్రం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి గురించి నేను ఈ సభలో గతంలో చేసిన ప్రసంగాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత ఐదేళ్లలో (2019–24) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చిందన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాం., ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగాన్ని బయటపెట్టాయని వివరించారు. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడటం, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోవడం, అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం వలన రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులు మిగిలాయని వివరించారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఆరు హామీలను అమలు చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పునరుజ్జీవనం కోసం నిరంతరం కృషి చేస్తూ బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. మొదటి కొద్ది రోజుల్లోనే ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి మరియు ప్రజల జీవితాలలో స్పష్టమైన మెరుగుదలలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000/-లకు పెంచడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్‌సిని ప్రకటించడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణనను నిర్వహించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు లోకి తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని విడుదలలకు ప్రేరేపించింది. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్‌ఏలో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి నిర్మిస్తామని ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఎన్.డి.ఏ. హామీ ఇచ్చినట్లుగా పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. సుస్థిర వృద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా బలమైన పునాది వేశాం. భారతదేశంలో స్వయం సహాయక బృందాల (ఎస్‌ఏహెచ్‌ఏజి) ద్వారా మహిళా సాధికారత సాధించడంలో గౌరవనీయ ముఖ్యమంత్రి మార్గదర్శిగా ఉన్నారు. 1995లోనే స్వయం సహాయక బృందాలను రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాల్లో కీలక భాగంగా చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారు. స్వయం సహాయక బృందాలు లక్షలాది మంది మహిళలు, వారి కుటుంబాల జీవితాలను మారుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజీ వృద్ధి అమోఘం. గ్రామీణ ప్రాంతాల్లో ఏటా సుమారు రూ.35,000 కోట్ల బ్యాంకు లింకేజీ పంపిణీతో 30% జాతీయ వాటాతో మరియు స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజీ కార్యక్రమం కింద 99.66% రికవరీతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించడం ద్వారా రాబోయే కొన్నేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం స్వర్ణాంధ్ర 2047 ప్రయాణంలో ఒక ఆవశ్యకత. ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్లు అందించేందుకు దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్‌ఏటిఆర్ భరోసాకు శ్రీకారం చుట్టాం. మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ డిబిటి సంక్షేమ పథకం లేదు. ఈ పథకం కింద సీనియర్ సిటిజన్లకు నెలవారీ పెన్షన్ రూ.3,000 నుంచి రూ.4,000కు, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచడమయింది. ఈ పథకం ద్వారా 8 లక్షల మంది దివ్యాంగులతో సహా సుమారు 64 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. ఏడాదికి రూ.33,312 కోట్ల వ్యయాన్ని చేస్తూ ఇప్పటివరకు రూ.29,281 కోట్ల మొత్తాన్ని పంపిణీ చేయడమయింది. సృజనాత్మక మరియు వ్యయ ప్రభావక పరిష్కారాలతో నివారణ మరియు నిర్మూలన అనే ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టితో డిజిటల్ పరిజ్ఞానం మరియు సృజనాత్మక జోక్యాలను ఉపయోగించడం ద్వారా నా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ఏలో ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. సుమారు రూ.1770 కోట్ల మేర పెండింగ్‌ఏలో ఉన్న అప్పులను తీర్చి, ఎన్‌ఏటిఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్య పథకం వంటి కీలక పథకాలను పునరుద్ధరించడం జరిగింది. మా ఎన్‌ఏడిఏ ప్రభుత్వం హైబ్రిడ్ ఆరోగ్య బీమాను ప్రతిపాదిస్తున్నది. ఇందులో రూ.2.5 లక్షల క్లెయింలను ఇన్సూరెన్స్ పార్ట్‌ఏనర్ రీయింబర్స్ చేస్తారు. రూ.2.5 లక్షలకు మించి రూ.25 లక్షల వరకు గల క్లెయింలను ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు రీయింబర్స్ చేస్తుంది. ముందస్తు చొరవకు వీలుకల్పిస్తూ హైపర్ టెన్షన్, డయాబెటీస్ వంటి వేలాది కొత్త కేసులను మరియు సంభావ్య క్యాన్సర్ కేసులను గుర్తిస్తూ 92.4 లక్షల మంది వ్యక్తులకు ఇప్పటికే ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## జగన్‌కు షాక్ సోమవారం నాటి అసెంబ్లీ సెషన్ వర్కింగ్ డే కాదని ప్రకటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు బడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్ ఇచ్చారు. ఈ రోజు అంటే.. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడించారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్‌కు హాజరైన.. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు సమావేశాలకు హాజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

● ఆక్వా ఐ పరికరాలతో సెర్చింగ్ ● అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సహాయక చర్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాగర్కర్నూల జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ సొరంగం ప్రమాదంపై విమర్శలు వస్తుండటంతో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం మేల్కొంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. ఇదే తరహాలో 2023లో ఉత్తరాఖండ్లో జరిగిన ప్రమాదంలో 34 మందిని రక్షించిన మద్రాస్ ఐఐటీ నిపుణులను రంగంలోకి దించింది. అత్యాధునిక టెక్నాలజీ కలిగిన ఆక్వా ఐ, ఫ్లెక్సీ ప్రొబ్ పరికరాలతో మద్రాస్ ఐఐటీ నిపుణులు సహాయక చర్యలు కొనసాగించనున్నారు. మరోవైపు వైజాగ్కు చెందిన నేవీ బృందం కూడా రంగంలోకి దిగడంతో పరిస్థితి ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న 8 మంది కార్మికులను రక్షించేందుకు మూడో రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే పెద్ద ఎత్తున ఊటనీరు ఉబికి వస్తుండటంతో నీరు బురదతో కలిసి పెద్ద ఎత్తున బయటకొస్తుంది. దీంతో ఆదివారం నాడు 13 కిలోమీటర్ల లోపలికి చేరుకున్న రెస్క్యూ బృందం.. సోమవారం నాడు 11 కిలోమీటర్ల వరకు మాత్రమే వెళ్లగలిగింది. అక్కడి నుంచి బురద నీరు పెద్ద మొత్తంలో వస్తుండటంతో సహాయక చర్యలు చేపట్టడానికి వీలు కావడం లేదు. 24 గంటల్లోనే నీటి ధారలు ఎక్కువ కావడాన్ని గుర్తించారు. దీంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఫలితంగా లోపలికి రెస్క్యూ బృందం వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటినీ అధిగమించేందుకు మద్రాస్ ఐఐటీ నిపుణులు తీసుకువచ్చిన కొత్త పరికరాలపైనే ఆశలు నెలకొన్నాయి. వీరితో పాటు ఆర్మీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్తో పాటు మిగతా బృందాలు నిర్విరామంగా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. డిజాస్టర్ మేనేజ్మెంట్ చీఫ్ కమిషనర్ అరవింద్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ నిపుణులతో చర్చించి ఎప్పటికప్పుడు సహాయక చర్యలను సమీక్షిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో బయటికి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు.

ఆక్వా ఐ.. ఫ్లెక్సీ ప్రోబ్ పరికరాల మీదే ఆశలు..

ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అత్యాధునిక పరికరాలను వాడుతున్నారు. మద్రాస్ ఐఐటీకి చెందిన సాంకేతిక నిపుణుల సహకారంతో లోపల చిక్కుకున్న వారిని గుర్తించి రెస్క్యూ చేయనున్నారు. ఐఐటీ నిపుణులు ప్రత్యేకంగా తీసుకువచ్చిన ఆక్వా ఐ కెమెరా హై రిజల్యూషన్ ది. ఇది నీటిలో సుమారు 50 మీటర్ల చుట్టుపక్కల ఉన్న వాటిని గుర్తిస్తుంది. బురద ఇతర ఏమున్నప్పటికీ కూడా గుర్తించి రికార్డింగ్ చేస్తుంది. ఈ కెమెరా వల్ల లోపల చిక్కుకున్న వారి పరిస్థితిని గమనించనున్నారు. గతంలో చాలా చోట్ల ఇలాంటి టెక్నాలజీనే వాడారు. ప్రస్తుతం ఎస్ఎల్బీసీ సొరంగంలో కూడా ఇలాంటి టెక్నాలజీ ఉపయోగించి రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నారు. ఉత్తరాఖండ్లో జరిగిన ప్రమాదంలో ఇదే టీం దాదాపు 34 మందిని రక్షించింది. ఇదే టెక్నాలజీ ద్వారా సహాయక చర్యలు వేగవంతం చేయాలని భావిస్తున్నారు. ఈ కెమెరా లోపలికి పంపించి ఆ చిత్రాల ఆధారంగా ఏం చేయాలని దానిపై నిపుణులు ఇచ్చిన సూచనలను పాటించి రెస్క్యూ చేసే అవకాశం ఉంది. మరోవైపు హై రిజల్యూషన్ కలిగిన కెమెరాలను కూడా పంపిస్తున్నారు. ఈ కెమెరాలు లోపల ఉన్న ప్రతి అంగుళాన్ని కూడా చిత్రీకరించి బయట ఉన్న వారికి లైవ్ గా అందిస్తోంది. మరోవైపు ఎనిమిది మందిని చిక్కుకున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక జాగిలాలను కూడా రంగంలో దించారు.



# రేవంత్ మరో నీరో

## గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎం

● రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు.. రేవంత్ ప్రచారం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్సు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మాన వత్వం కూడా లేదా అన్నారు.

రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వా యించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్‌కు గాలం ఏసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజల ప్రాణాలకంటే.. ఎన్నికల ప్రచారమే ముఖ్యమా..?

● టన్నెల్లో 8 మంది చిక్కుకొని ఉంటే.. సీఎం ఎన్నికల ప్రచారం చేస్తున్నారు
● ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని ప్రభుత్వం రాజకీయం చేస్తుంది ● ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే క్రిటికల్, సెన్సిటివ్ ప్రాజెక్ట్
● వారిని ప్రాణాలతో బయటకు రావాలని కోరుకుంటున్నాం ● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎస్ఎల్బీసీ టన్నెల్లో 8 మంది చిక్కుకొని ఉంటే.. ప్రభుత్వ హెలికాప్టర్లో వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలం అవడంతోనే ప్రమాదం జరిగిందన్నారు. కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే నానా హంగామా చేశారని, కాంగ్రెస్ వచ్చిన ఏడాది కాలంలో మూడు ప్రాజెక్టుల్లో ప్రమాదాలు జరిగాయన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని ప్రకృతి వైపరీత్యం అంటున్న ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రమాదాన్ని అప్పటి ప్రభుత్వ వైఫల్యం అనడం విడ్డూరంగా ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని ప్రభుత్వం రాజకీయం చేస్తుంది. ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలం అవడం వలనే ప్రమాదం జరిగింది. మేము ప్రాజెక్టును ఆలస్యం చేశామనేది శుద్ధ తప్పు. మేము ఎస్ఎల్బీసీ కోసం అసెంబ్లీలో చర్చ పెట్టి అఖిలపక్షం ఏర్పాటు చేశాము. ఇది పూర్తి చేయడానికి వేల కోట్లు ఖర్చు పెట్టాము. ఎస్ఎల్బీసీ ప్రపంచంలోనే క్రిటికల్, సెన్సిటివ్ ప్రాజెక్ట్. ఇంత పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చిక్కుకొని ఉంటే.. ప్రభుత్వ హెలికాప్టర్లో వెళ్లి సీఎం ఎన్నికల ప్రచారం చేస్తున్నారు అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ ఫారెస్టులో అనుమతిస్తే ఈ ప్రాజెక్టును తొందరగా పూర్తి చేసే అవకాశం ఉంది. ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని ప్రకృతి వైపరీత్యం అంటున్న ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రమాదాన్ని అప్పటి ప్రభుత్వ వైఫల్యం అంటుంది. కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే నానా హంగామా చేశారు. కాంగ్రెస్ వచ్చిన ఏడాది కాలంలో మూడు ప్రాజెక్టుల్లో ప్రమాదాలు జరిగాయి. ఎస్ఎల్బీసీ లాంటి ప్రమాదమే కాళేశ్వరంలో కూడా జరిగింది కానీ.. మేము ఎంతో జాగ్రత్తగా దానిని రెక్టిఫై చేశాము. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ముందుకు వెళ్లడం అనుమానమే. కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకొని అయినా ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడాలి. 8 మంది ప్రాణాలతో బయటకు రావాలని కోరుకుంటున్నాం అని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

### ప్రతిపక్ష హోదాపై
# వైసీపీ కలలు కనొద్దు..

● ఈ ఐదేళ్ళూ మీరు సంయమనం పాటించాల్సిందే..
● వైసీపీ నేతలకు గట్టి సమాధానమిచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
● అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ 'జనసేన'గా వెల్లడి



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు గట్టిగా సమాధానం ఇచ్చారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నామని.. ఇప్పుడు ప్రతిపక్ష ఇవ్వాలని వైసీపీ కోరినంత మాత్రానా ఇవ్వడం ఉండదని స్పష్టం చేశారు. అసెంబ్లీ రెండో అతిపెద్ద పార్టీగా జనసేన ఉందని తెలిపారు. కనీసం జనసేన కన్నా ఒక్క సీటు ఎక్కువ వచ్చినా కూడా వారికి ప్రతిక్ష హోదా దక్కేదని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతామని అనడం సరైనది కాదని పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. గవర్నర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. అయితే గవర్నర్ ప్రసంగం మొదలుపెట్టగానే... వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఆ తర్వాత కాసేపటికి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ఇక, గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత అసెంబ్లీ వాయిదా పడింది. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ తీరును తప్పుబట్టారు. గవర్నర్ ప్రభుత్వం తరఫున సందేశాన్ని ముందుకు తీసుకెళ్తున్న సమయంలో వైసీపీ వ్యవహరించిన తీరు బాగోలేదని విమర్శించారు. గత కొద్ది రోజులుగా గవర్నర్కు ఆరోగ్యం బాగోలేకపోయినప్పటికీ... సభకు వచ్చి ప్రసంగించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టుగా పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ సీనియర్ నాయకులు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని నినాదాలు చేయడంతో పాటు, పేపర్లను సైతం చించివేశారని చెప్పారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదని.. అది ప్రజలు ఇస్తేనే వస్తుందని అన్నారు. జనరల్గా అత్యధిక మెజారిటీ ఉన్నవారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. నెక్స్ట్ స్టేజ్లో ఉన్నవారికి ప్రతిపక్ష హోదా ఇస్తారు. గతంలో మేము ప్రభుత్వంలో ఉన్నాం కదా... ప్రతిపక్ష హోదా కావాలని అడిగితే ఇవ్వరు. కనీసం జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వారికి ప్రతిపక్ష హోదా దక్కేది. ఈరోజు ప్రభుత్వంలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన. వైసీపీ నాయకులు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం, ప్రసంగాలను అడ్డుకుంటామని అనడం సరైన విధానం కాదు అని వైసీపీపై విమర్శలు చేశారు. వైసీపీకి ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని... 11 సీట్లు ఇచ్చారని, దానిని గౌరవించి వారు అసెంబ్లీకి రావాలని సూచించారు. నిబంధనల ప్రకారం వారు మాట్లాడేందుకు ఇవ్వాల్సిన సమయం ఇస్తారని అన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గొడవ పెట్టుకోవాలనే ఆలోచనతో అసెంబ్లీకి రావడం దిగజారుడు ఆలోచన విధానమమని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష రాదని... ఇందుకు వారు మానసిక సిద్ధమైపోవాలని అన్నారు.

### బడ్జెట్ సమావేశాల్లో కార్యదర్శులు
# అసెంబ్లీలో అందుబాటులో ఉండాలి


ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బడ్జెట్ సమావేశాలు జరుగుచున్న సమయంలో అసెంబ్లీలో సంబందిత శాఖల కార్యదర్శులు తప్పని సరిగా అందుబాటులో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుచున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారని వాటిని కార్యదర్శులు అందురూ తప్పని సరిగా పాటించాలన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం సి.ఎస్. సమావేశ మందిరం నుండి అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిపల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎల్.లతో ఆయన వర్చ్యువల్ సమావేశం నిర్వహించి బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి సమగ్ర సమాచారాన్ని ముందుగానే మంత్రులకు అందజేయాలన్నారు. అంశాల వారీగా గత ప్రభుత్వంలో తీసుకున్న చర్యలు మరియు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా తెలిపే సమగ్ర సమాచారాన్ని మంత్రులకు ముందుగానే అందజేయాలని సూచించారు. ఇందుకు సంబందించి శాఖల వారీగా ఉన్న నోడల్ అధికారులను ముందుగానే అప్రమత్త పర్చాలన్నారు. సమావేశాలు నిర్వహించే సమయంలోనే స్టార్డ మరియు అన్ స్టార్డ ప్రశ్నలకు అన్నింటినీ సవివరమైన సమాదానాలు మంత్రులు ఇచ్చే విధంగా వారి తగిని సమాచారాన్ని ఆయా శాఖల కార్యదర్శులు ముందు రోజే అందజేయాలన్నారు. సమావేశాల సమయంలో ఆర్జిత శెలవులు, విదేశీ పర్యటన శెలవులు ఎవ్వరికీ మంజూరు చేయవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిఫల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎస్.లు ఈ సమావేశంలో వర్చ్యువల్ గా పాల్గొన్నారు

## ప్రచారంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ముందంజ

● ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే.. మండలిలో ప్రజా గొంతుకగా నిలుస్తా
● నన్ను గెలిపించడానికి మేధావులు, యువత సిద్ధంగా ఉన్నారు
● బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ నియోజక వర్గాల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నెల 27వ తేదీన పోలింగ్ ఉండటంతో.. ఇప్పటికే అన్ని నియోజక వర్గాల్లోని పట్టభద్రులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. మండలిలో ప్రజా గొంతుకగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గళమెత్తుతానని చెప్పారు. అలాగే, విద్యార్థుల కోసం మండల స్థాయిలో మోడల్ స్కూల్స్, స్కాలర్ షిప్స్, యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణతో పాటు ఉచిత కోచింగ్, పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందిస్తానని బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చెప్పుకొచ్చారు. ఇక, భారతీయ జనతా పార్టీ వైపే మేధావులు, యువత ఉన్నారు.. ఎమ్మెల్సీగా 100 శాతం విజయం సాధిస్తానని చిన్నమైల్ అంజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇక, విద్యా సంస్థల్లో ఉన్న స్టూడెంట్స్ బాధలు ఇతర పార్టీల అభ్యర్థులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాటం చేస్తానన్నారు. అలాగే, తనపై ప్రత్యర్థులు అసత్య ప్రచారం చేస్తున్నారు.. నా మీద బురద చల్లిన పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు.. ఎందుకంటే.. బీజేపీని గెలిపించాలని మేధావులు, యువత ఆలోచిస్తున్నారు అని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో పాటు తమ మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా.. నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి కోరారు.

# HIT ది 3rd కేస్ నథింగ్ లెస్ దెన్ బ్రూటల్ టీజర్

నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ %ఎ×ు%: ది 3%తీఎ% కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో %ఎ×ు% సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈరోజు నాని పుట్టినరోజు సందర్భంగా సర్కార్స్ లాఠీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోలీసులను కలవరపెట్టే వరుస రహస్య హత్యల నేపథ్యంలో టీజర్ మొదలౌతుంది. వారు ఎంత ప్రయత్నించినా హంతకుడిని పట్టుకోవడంలో విఫలమవుతారు. చివరి ప్రయత్నంగా టెర్రిఫిక్, బ్రూటల్



ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్ ని ఆశ్రయిస్తారు. నాని అర్జున్ సర్కార్‌గా పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ కట్టిపడేశారు. బ్రూటల్, కనికరంలేని పాత్రలో ఆదరగొట్టారు. అతని ఇంటెన్స్ ప్రజెన్స్, యాంగర్ టెర్రిఫిక్ గా వున్నాయి. ముఖ్యంగా ఓ సన్నివేశంలో అతను నేరస్థుడిని పొడిచి కత్తిని పైకి లాగడం, రూఫ్ పై రక్తం చిమ్ముడం – అతని పాత్ర క్రూరత్వాన్ని హైలెట్ చేస్తోంది. దర్శకుడు శైలేష్ కొలను %ఎ×ు% సిరీస్‌ను అద్భుతమైన కథనం, గ్రేట్ విజువల్స్‌తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళాడు. నాని పెర్ఫార్మెన్స్ సినిమాకి మరింత డెప్త్ ని యాడ్ చేసింది.

# కొల్లగొట్టినాదిరో 'హరి హర వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి' గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా నుంచి రెండవ గీతం విడుదలైంది. 'హరి హర వీర మల్లు' నుంచి రెండవ గీతంగా విడుదలైన 'కొల్లగొట్టినాదిరో' పాట అద్భుతంగా ఉంది. ఈ గీతం సినిమాపై అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్ళింది. పాట ప్రారంభం నుంచి ముగింపు వరకు.. ఎంతో వినసొంపుగా, శ్రోతలను కట్టిపడేసేలా సాగింది. ఇక పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్ లిరికల్ వీడియోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ సరసన జంటగా నటించిన నిధి అగర్వాల్ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. తెరపై ఈ జోడి చూడముచ్చటగా ఉంది. అలాగే ఈ పాటలో అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ మెరిసి తమ నృత్యంతో అదనపు ఆకర్షణగా నిలిచారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన 'కొల్లగొట్టినాదిరో' గీతం సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేస్తోంది. బహుళ భాషల్లో విడుదలైన ఈ గీతాన్ని ప్రతిభగల గాయనీ గాయకులు మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల, ఐరా ఉడిపి, మోహన భోగరాజు, వైష్ణవి కన్నన్, సుదీప్ కుమార్, అరుణ మేరీ ఆలపించి పాటకు మరింత మాధుర్యం తీసుకొచ్చారు.



# భట్టి చేతుల మీదుగా మల్లేశం

మల్లేశం, 8 %ూా.వీ%. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. "23" కి సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, మార్క్ కె రాబిన్ సంగీతం అందించారు. స్పెషల్ స్క్రీనింగ్ సందర్భంగా, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి



విక్రమార్క ఈ చిత్రం సున్నితమైన, ఆలోచింపజేసే సంఘటనల చిత్రీకరరించిన తీరుని చూసి చలించిపోయారు. అర్థవంతమైన సంభాషణను ప్రేరేపించే సామర్థ్యాన్ని గుర్తించి, కళాత్మక నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. డిప్యూటీ సీఎం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ మంటల్లో చిక్కుకున్న బస్సును, మంటల్లో చిక్కుకున్న వ్యక్తులను, ప్రాణాల కోసం తీవ్రంగా పరిగెత్తుతున్న ప్రజలను చూపిస్తుంది. ఇది గోనె సంచులలో బంధించబడిన వ్యక్తులను కూడా చూపిస్తోంది.

# కామెడీ హిలేరియస్ ఫ్యామిలీ ఎమోషన్ ఎంటర్‌టైన్‌మెంట్ 'మజాకా'



శ్రీ పుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి తర్వాత మీ నుంచి వస్తున్న 'మజాకా'పై మీ అంచనాలు ఏమిటి ?**

ఒక డిఫరెంట్ సినిమా చేయాలని బచ్చలమల్లి చేశాను. మజాకా మంచి ఎంటర్ టైనర్. ఫ్యామిలీ సినిమా. డైరెక్టర్ త్రినాధ్ రావు, రైటర్ ప్రసన్న స్టయిల్ లో వుండే మాస్ ఎంటర్ టైనర్. ఇకపై కూడా మంచి ఎంటర్టైన్మెంట్ వున్న సినిమాలనే చేస్తాను.

**మజాకా పాటలు ట్రైలర్ పెద్ద గ్యాప్ లేకుండా రిలీజ్ చేశారు కదా.. దీని వలన రీచ్ కి ఏమైనా ఇబ్బంది ఉందా?**

టీజర్ ముందే రిలీజ్ చేశాం. అది జనాల్లో వుంది. ట్రైలర్ కి కంటే ముందు సోమ్మసిల్లి పాట రిలీజ్ చేశాం, అది టాప్ ట్రెండింగ్ లో వుంది. మాకు రిలీజ్ డేట్ ముఖ్యం. దాని కోసం అందరం కష్టపడి పని చేశాం.

**లైవ్ షూటింగ్ ఇవ్వాలనే ఐడియా ఎవరిది ?**

అనిల్‌ది. రిలీజ్ డేట్ కి తక్కువ టైం వుంది. ఏదైనా కొత్తగా ప్లాన్ చేయాలనుకున్నప్పుడు అనిల్ గారు ఆ ఆలోచన చెప్పారు. దానికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మజాకా పెయిడ్ ప్రిమియర్స్ ప్లాన్ చేస్తున్నారా ?**

ప్లానింగ్ లో వున్నాం. రేపు పెయిడ్ ప్రిమియర్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం.

**ఆల్రెడీ సినిమా చూసుంటారు కదా.. ఎలా అనిపిస్తోంది ?**

ఖచ్చితంగా చాలా మంచి సినిమా అవుతుంది. మంచి ఎంటర్ టైన్మెంట్, ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా. ఇంటర్వెల్ కి మంచి ట్విస్ట్ వుంటుంది. అది సెకండ్ హాఫ్ ని ఎలా లీడ్ చేస్తోందో చాలా ఇంట్రస్టింగ్‌గా వుంటుంది. సందీప్ రావు రమేష్ సీన్స్, సందీప్ రీతు లవ్ స్టోరీ, అలాగే రావు రమేష్ అన్షు ట్రాక్ కూడా చాలా బావుంటుంది. సందీప్ కి భైరవ కోన కంటే బెటర్ సినిమా అవుతుంది.

**ఈ సినిమా బిజినెస్ విషయంలో హ్యాపీగా వున్నారా ?**

చాలా హ్యాపీ. ఈ సినిమాని ప్రాఫిట్స్ లో రిలీజ్ చేస్తున్నాను. సందీప్ కిషన్ కెరీర్ లో ఇది బిగ్గెస్ట్ రిలీజ్.

**రావురమేష్ ఛాయిస్ ఎవరిది ?**

డైరెక్టర్ ఫాదర్ రోల్‌కి ముందు నుంచి రావు రమేష్‌ని అనుకున్నారు. ఆయన పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఇందులో కామెడీ చాలా ఫ్రెష్ గా వుంటుంది.


# గ్లోబల్ ఆడియెన్స్ కోసం యష్ 'టాక్సిక్'



భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు. గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ..'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుందని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. కరణ గత ఏడాది ఆగష్టులో ప్రారంభమైంది. ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో అత్యంత భారీ ఖర్చుతో నిర్మించిన చిత్రాల్లో టాక్సిక్ ఒకటిగా నిలవనుంది.

# పెళ్లి కాని ప్రసాద్ ఫస్ట్ లుక్

సప్తగిరి హీరోగా అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వంలో ఓ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. ఈ చిత్రాన్ని విజన్ గ్రూప్ కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్నారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రఖ్యాత నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) విడుదల చేస్తుంది. టైటిల్, ఫస్ట్ లుక్ తో సహా ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను మేకర్స్ రివిల్ చేశారు. ఈ సినిమా పెళ్లి కాని ప్రసాద్ అనే టైటిల్ పెట్టారు. ఇది ఐకానిక్ బ్లాక్‌బస్టర్ మల్లీశ్వరిలో విక్టరీ వెంకటేష్ క్యారెక్టర్ ని గుర్తు చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ సప్తగిరి పాత్ర హ్యూమర్ నేచర్ ని హైలైట్ చేస్తూ డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ ని ప్రెజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ హిలేరియస్ డిజైన్ ఈ చిత్రం హై ఎంటర్టైన్మెంట్ తో ఉంటుందని సూచిస్తుంది.



# గ్లామరస్ కిల్లర్ అంజలి

టాలీవుడ్ అందాల తార అంజలి మరోసారి తన గ్లామర్ లుక్‌తో నెట్టింట హీటెక్కించింది. సినిమాల్లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ తెలుగమ్మాయి, తాజాగా తన స్టన్నింగ్ ఫోటో షూట్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. బ్లాక్ అవుట్‌ఫిట్‌లో అంజలి చూపించిన గ్లామరస్ లుక్ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో అంజలి నీలిరంగపు డిజైనర్ బ్రా అలాగే డీప్ స్లిట్ గల డ్రెస్‌లో కనిపిస్తూ తన అందాన్ని మరింత హైలైట్ చేసింది. స్టైలిష్ వేర్‌లో కనిపించిన ఆమె, మాస్ క్లాస్ ప్రేక్షకులను ఒకేసారి ఆకర్షించగలిగే విధంగా తన హావభావాలను ప్రదర్శించింది. ఆమె కళ్ళలో కనిపించే భావాలు, సింపుల్ మెక్అప్ కర్లీ హెయిర్ స్టైల్ ఆమె లుక్‌కు మరింత గ్లామర్‌ని జోడించాయి. ఈ ఫోటోలకు "క్యాచ్ ది వైబ్" అంటూ క్యాప్షన్ ఇచ్చిన అంజలి, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ స్టైలిస్ట్ మనోగ్న గోల్లపూడి ఈ లుక్‌కు స్టైలింగ్ చేయగా, ఆహిలా ఖాన్ డిజైన్ చేసిన అవుట్‌ఫిట్‌లో ఆమె మరింత అందంగా కనిపించింది. జ్యువెల్స్ ఎంపిక, లైట్ మేకప్ ఆమెను ఒక అందమైన డివా లా మార్చేశాయి. అంజలి నటనా పరంగా సినిమాలు తగ్గించినా, సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన అందం, స్టైల్‌తో ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తోంది.



# 'గార్డ్ – రివెంజ్ ఫర్ లవ్' థియేట్రికల్ ట్రైలర్

అను ప్రొడక్షన్స్‌లో విరాజ్ రెడ్డి చీలం కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం థ్రిల్లింగ్ హారర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఈ మూవీ ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్, పాటలతో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. తాజాగా గార్డ్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. 12 మంది టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. నటుడు శ్రీకాంత్, సుధీర్ బాబు, నిఖిల్ సిద్ధార్థ, థమన్, ఓంకార్, తరుణ్, సుశాంత్, ఆది, అశ్విన్ బాబు, సన్నీ వీజే, సామ్రాట్, ప్రిన్స్ ఇలా అందరూ తమ తమ సోషల్ మీడియా ఖాతాలా ద్వారా ఈ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మిస్టీరియస్ యాక్షన్‌తో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. విరాజ్ రెడ్డి చీలం ఈ చిత్రంలో యాక్షన్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల సీన్లలో అదరగొట్టేశాడని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో యూత్‌ను ఆకట్టుకునే అంశాలెన్నో ఉన్నాయని తెలుస్తోంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, యాక్షన్ మూమెంట్స్‌తో ఓ అద్భుతమై హారర్ ఎంటర్‌టైనర్‌గా గార్డ్ రాబోతోంది. మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ గ్లామర్ పార్ట్, ఫ్రెండ్ క్యారెక్టర్‌తో చేయించిన కామెడీ ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో హైలెట్ అవుతున్నాయి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044